

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో యాన్యువల్ ఇన్స్పెక్షన్

- జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలోని అన్ని కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 05, ఆగస్టు 2025 16 పేజీలు

# అంతా.. నా ఇష్టం

- అధికారులు అంటే లెక్కలేదు...
- పనిదినాల్లో నోటీసులు...
ఆదివారం అనుమతులు

## అనుమతుల తోటి పనిలేదు





**చుంచుపల్లి, ప్రభాతవార్త :** "ఎవడ్రా నన్ను ఆపేది... అధికారులు వచ్చినా ఏం చేయలేరు.. నోటీసులు ఇవ్వడం శరామామూలే... అవి తీసుకొని ఓ రెండు రోజులు పనులు ఆపేస్తాం... మళ్లీ పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం... ఎవరైనా పని దగ్గరకు వస్తే వారు అడిగినంత ఇచ్చుకుంటాం... అంతే కానీ నిర్మాణ పనులు మాత్రం ఆపుకోం.. అనుమతులు లేకుండానే దర్జాగా నిర్మాణాలు చేసుకుంటాం..." అంటూ కొంతమంది దర్జాగా అనుమతులు లేకుండానే ఇళ్ల నిర్మాణాలు జరుపుకుంటున్నారు. అసలు అధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోయినా సరే వారే కల్పించుకొని అధికారులకు ఏదో మాయమాటలు చెప్పి యధేచ్చగా నిర్మాణాలు చేసుకుంటున్నారు. ఇదేక్కడని అనుకుంటున్నారా... జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్‌కాలనీ పంచాయతీ మెయిన్‌రోడ్‌లో ఉన్న హనుమాన్ గుడి పక్కన అనుమతులు లేకుండానే రెండస్తుల భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది... అధికారులు పనులు ఆపేయాలని నోటీసులు ఇచ్చారు... అయినా కానీ నిర్మాణ పనులు ఆగకుండానే జరుగుతూనే ఉన్నాయి...

2లో..

- మధిర మున్సిపాలిటీలో 163 సర్వేలో స్థల సేకరణ
- నాటి ఆలోచనలకు కార్యరూపం తెనున్న డిప్యూటీ సీఎం
- 14 ఎకరాల స్థలాన్ని గుర్తించిన అధికారులు
- త్వరలోనే భూమి పూజకు ముహూర్తం?




2లో..

# ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం.. మోడల్ కాలనీ

మధిరలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో మోడల్ కాలనీ నిర్మించాలని తలచిన ఆయన ఆలోచనలకు దశాబ్దం కాలం తర్వాత కార్యరూపం దాల్చనుంది... పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలన్న ఇందిరమ్మ కలల కు ప్రత్యక్ష రూపంగా 2012 13 లో 163 సర్వే లో భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే... దశాబ్ద కాలం పాటు పేదవాడి సొంత ఇంటి కలలు కళ్ళలు గానే నిలిపిన టిఆర్ఎస్ ప్రభుత్వం మధిర పట్టణ పేదలకు ఎండమావులనే చూపింది... మధిర ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాంత ప్రజల సంక్షేమానికి ఆలోచించే నాయకునిగా డిప్యూటీ సీఎం నాటి తన ఆలోచనలకు ఈ విడత కార్యరూపం దాల్చే విధంగా ప్రణాళికలతో ఆచరణకు అడుగులు వేస్తున్నారు... అన్ని హంగులతో ఓ ప్రత్యేక గ్రామాన్ని తలపించేలా పట్టణీకరణ ప్రతిబింబించేలా నిర్మించే ఈ కాలనీ రాష్ట్రంలోనే ప్రత్యేక తను సంతరించుకొనున్నదని అధికారుల అభిప్రాయం... ప్రభాతవార్త, మధిర



2వ పేజీలో...

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్



**కల్లూరు ఆగస్టు 4 ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా కల్లూరు ఎన్ఎస్పి ఆవరణలో ఉన్న గిరిజన ఆశ్రమం బాలికల పాఠశాలలో విద్యార్థినులు ఉదయం అల్పాహార కిచిడి తిన్నా అనంతరం కడుపు నొప్పి వాంతులు విరోచనాలకి గురై తీవ్ర ఆందోళన గురయ్యారు. హాస్టల్‌లో

- 30 మందికి పైగా విద్యార్థినులు అస్వస్థత
- హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులు
- విద్యార్థులను పరిశీలించి వైద్యులు ఆదేశించిన ఎమ్మెల్యే
- నిల్వ ఉన్న ఆహార పదార్థాలను భుజించటం వల్లే ఫుడ్ పాయిజన్
- వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

## అంతా నా ఇష్టం...

**(మొదటి పేజీ తరువాయి..)**

– ఆపేదెవడ్రా... అంతా నా ఇష్టం...

జిల్లాకేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు కావడంతో జిల్లాకేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొంతమంది భూకబ్జాలకు, దందాలకు పాల్పడి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే మరికొందరు ఏకంగా అధికారుల అనుమతులు లేకుండానే అంతస్తులపైన అంతస్తుల నిర్మాణాలు జరుపుతున్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించకుండానే, అసలు పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణం చేయడమే కాదు, అదే అధికారులను ఆహ్వానించుకొని గృహ ప్రదేశాలు, షాపుల ప్రారంభోత్సవాలు కూడా జరిపించుకుంటున్నారు. అయిదే మమ్మల్ని ఆపేదెవడ్రా... అంతా నా ఇష్టం... అధికారులు కూడా ఏం చేయలేరు... వచ్చినప్పుడల్లా ఎంతోకొంత ఇచ్చుకుంటాం.. అంతేకానీ అనుమతులు తీసుకోం అంటూ చాలా మంది వ్యవహరిస్తున్నారని ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను చూస్తే అర్ధమవుతోంది.

**– పనిదినాల్లో నోటీసులు... ఆదివారం అనుమతులు**

అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా నిర్మాణాలు జరపకూడదని అధికారులు నోటీసులు ఇస్తున్నా కానీ చుంచుపల్లి మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో మాత్రం నిర్మాణాలు ఆగడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పనిదినాల్లో అధికారులు నోటీసులు ఇస్తుంటే... ఆదివారాలు మాత్రం సదరు వ్యక్తి నిర్మాణ పనులు జరిపిస్తున్నాడు. విద్యానగర్‌కాలనీ పంచాయతీ మెయిన్‌రోడ్‌లో ఉన్న హనుమాన్ గుడి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రెండస్తుల భవన నిర్మాణ పనులనువెంటనే నిలిపివేయాలని అధికారులు నోటీసులు జారీ చేస్తే... సదరు వ్యక్తి పనులను నిలిపివేసి ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు పనులు చేయిస్తున్నాడు. అధికారులు పనిదినాల్లోనే సరిగా పనులు చేయరు.. ఇక సెలవు దినాల్లో ఎందుకు పట్టించుకుంటారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం మోడల్ కాలనీ

**(మొదటి పేజీ తరువాయి..)**

మధిర నియోజకవర్గం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రత్యేకించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులందరికీ అడిగిందే తడవుగా ఇందిరమ్మ మంజూరు చేసిన పరిస్థితి. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ కాలంలో తొలిసారి మధిర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన నాటి నేటి శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే మధిర పట్టణంలో నియోజకవర్గ పరిధిలో మోడల్ కాలనీ నిర్మించాలన్న తలంపు తో 163 సర్వే లో ప్రత్యేక ప్రణాళిక ప్రతిపాదనలతో ప్రత్యేక నిధుల కేటాయింపుతో భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. నాటి రాష్ట్ర విభజన ఉద్యమ పోరాటాలు తదనంతరం రాజకీయ మార్పులు రాష్ట్ర విభజన ప్రభుత్వ మార్పు నేపథ్యంలో ఈ ప్రతిపాదనల కార్యరూప దస్త్రం అటకెక్కింది. తెలంగాణ ప్రభుత్వంలో అంత మార్పులతో కూడిన అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు పడగా, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను కనుమరుగు చేసే పరిస్థితులు టిఆర్ఎస్ పాలనలో కొనసాగాయి.

**14 ఎకరాల్లో మోడల్ కాలనీ**

గతంలో భూమిలేని నిరుపేదలైన మధిర పట్టణంలోని ఎంపిక చేసిన లబ్ధిదారులకు 163 సర్వే నెంబర్ లో ఇళ్ల స్థలాలను ఇండ్లను మంజూరు చేశారు. ఈ ప్రాంతంలో కేటాయించబడిన భూములను లబ్ధిదారులుగా ఉన్నవారు అమ్మకాలు చేసుకొని తిరిగి పట్టణంలోనే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నివసిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ద్వారా గతంలో ఎంపిక చేసి లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను సేకరిస్తున్న ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఆ కుటుంబ సభ్యులకు సంబంధించి పూర్తి వివరాలు పరిశీలిస్తోంది. ఈ క్రమంలో 163,53 సర్వే నెంబర్ లలో కేటాయించబడి ప్రస్తుతం అనర్హుల కబ్జాలో ఉన్న ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. మధిర మున్సిపాలిటీలోని ఎంప్లాయిస్ కాలనీ ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ప్రాంతాల్లో అక్రమంగా అసైన్ చేసిన భూములను ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలు మున్సిపల్ రెవెన్యూ శాఖల అధికారులు యంత్రాంగం సేకరించింది. ఈ సర్వే లో గుర్తించిన సుమారు 14 నుండి 16 ఎకరాల భూమిలో కొత్తగా మోడల్ కాలనీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**రాష్ట్రంలోనే ప్రత్యేకత సంతరించుకునేలా ఇందిరమ్మ మోడల్ కాలనీ**

వ్యూహాత్మకమైన ఆలోచనలతో పేదవాడి సంతింటి కలను సహకారం చేయడంతో పాటు మోలిక సదుపాయాల కల్పన కు ఆలవాలంగా మోడల్ కాలనీ నిర్మాణం చేపట్టాలన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనలకు అధికారులు కార్యరూపం లోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు.

త్వరలోనే మధిర నియోజకవర్గ కేంద్రంలో అనేక అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టే దిశగా సిద్ధం చేసిన ప్రణాళికల్లో మోడల్ కాలనీ ఒకటిగా ఉండడం గమనార్హం. ఈ మోడల్ కాలనీ జి ప్లస్ ఫోర్ బహుళ అంతస్తులతో రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకతను సంచరించుకునేలా గ్రామీణ పట్టణీకరణల మేళవింపుతో ఉండనున్నదని సమాచారం.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**(మొదటి పేజీ తరువాయి..)**



నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినటం వల్ల విద్యార్థులు 30 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురై హాస్పిటల్కు పోలయ్యారు. ఈ గిరిజన బాలికల ఆశ్రమం వసతి గృహంలో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 91 మంది విద్యార్థులు చేరి విద్య అభ్యసిస్తున్నారు. సోమవారం ఉదయం అల్పాహారం పేరుతో కిచిడి హాస్టల్ వార్డెన్ పిల్లలకు పెట్టడంతో తిన్న కొద్దిసేపటికి తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు రావడంతో గమనించిన హాస్టల్ సిబ్బంది కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేపట్టారు. హాస్టల్ లో ఉన్న 91 మందిలో దాదాపు ఈ కిచిడి 50 మందికి పైగా తినడంతో 30 మందికి పైగా తీవ్రఅస్వస్థతకు గురై హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. విద్యార్థుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే.... కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అల్పాహారం తిని ఫుడ్ పాయిజన్ కావడంతో తీవ్ర అస్వస్థత గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందం హుటాహోటీన కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి విద్యార్థులను పరిశీలించి ఆమె కూడా డాక్టర్ అవతారం ఎత్తి తోటి వైద్యులతో విద్యార్థులను పరీక్షించి చికిత్సను చేయడం జరిగింది. అనంతరం గిరిజన హాస్టల్ పరిశీలించి ఆహార పదార్థాలను, ఈరోజు జరిగిన విషయాన్ని తోటి విద్యార్థినిలను అడిగి తెలుసుకుని, ప్రతిరోజు విద్యార్థులకు పెట్టాల్సిన మెనూ కూడా సక్రమంగా పెట్టట్లేదని విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద వార్డెన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్లో సక్రమంగా మెనూ అమలు చేయనందుకు, విద్యార్థుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తూ, సోమవారం విద్యార్థుల్లో ఫుడ్ పాయిజన పట్ల నిరక్ష్యం వహించి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. విద్యార్థినులను అందుబాటులో ఉన్న ఏ.ఎం.సి చైర్మన్ ,లోకల్ నాయకుల వాహనాల్లో, ఆటోల్లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించడంతో పిహెచ్సి డాక్టర్ నవ్య కాంత్ కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్ డాక్టర్ రమేష్ లు ఎండిఓ ఎమ్మార్వో ల పర్యవేక్షణలో విద్యార్థినులకు చికిత్సను అందించారు. సమాచారం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ అజయ్ యాదవ్ హాస్పిటల్ కు వచ్చి విద్యార్థినులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అల్పాహారం చేసి తోటి విద్యార్థినులు అస్వస్థతకు గురవటంతో మధ్యాహ్న భోజనానికి చేయటానికి భయపడుతున్న విద్యార్థినులకు ధైర్యం కల్పించడం కోసం ఎండిఓ చంద్ర శేఖర్, ఎమ్మార్వో పులి సాంబ శివుడు, డాక్టర్ నవ్య కాంత్, ఎంపీఓ రంజిత్ కుమార్ భోజనం చేసి విద్యార్థినులతో కూడా భోజనం చేయించారు. ఈ సందర్భంగా హాస్టల్ కు చేరుకున్న ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, భాగం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు వారి వాహనాలతో పిల్లలను ప్రభుత్వాసుపత్రులకు తరలించి మానవత్వం చాటుకున్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో యాన్యువల్ ఇన్స్పెక్షన్

**– జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలోని అన్ని కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 4 – ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని యాన్యువల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు చేరుకున్న ఎస్పీ జిల్లా ఆర్మడ్ రిజర్వు పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. తరువాత అడ్మిన్ ఆర్ఐ కార్యాలయం, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం, వెల్ఫేర్ కార్యాలయం, ఆర్ఐ హోంగార్డ్స్ ఆఫీసులలో రికార్డులను తనిఖీ చేశారు. బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలను పరిశీలించి ఇంచార్జ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్దతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ శాఖలో వినియోగించే సాంకేతికతను, శిక్షణను నేర్చుకుంటూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా కూడా దృఢంగా ఉండాలని, అందుకుగాను ప్రతిరోజూ వ్యాయామంతో పాటు యోగా, ధ్యానం వంటి వాటిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లీగివీ సుధాకర్, ఆర్ఐ హోమ్ గార్డ్స్ నరసింహారావు, ఆర్ఐ అడ్మిన్ లాల్ బాబు, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కడసారి విడిపోని రక్తసంబంధం

**మత్స్యకారుల కుటుంబంలో విషాదం**

**చెరువులో పడి అన్నదమ్ములు ఇద్దరు మృతి**

**మృతదేహాలను తీసిన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు**

**శోకసంద్రంలో నాగులవంచ వాసులు**

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 4



కడసారి కూడా రక్తసంబంధం విడిపోకుండా అనంత లోకంలోకి వెళ్ళిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చెరువులో పడి మృతి చెందిన ఘటన మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో చోటుచేసుకుంది.... స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవాంచ గ్రామానికి చెందిన కంభం నాగేశ్వరరావు (62 ) కంభం సత్యం (58) ఇద్దరు అన్నదమ్ములు నాగులవంచ శివారులో ఉన్న రెడ్డి చెరువును చేపలు పెంచుకునేందుకు వేలం పాటలో ఆ చెరువును దక్కించుకున్నారు...అప్పటి నుంచి చేపల పెంపకం చేపట్టి ప్రతిరోజు చెరువు కాపలాకి వెళ్లేవారు. ప్రతిరోజు లాగే ఆదివారం ఉదయాన్నే చేపల సైజు చూద్దామని వెళ్లారని వెళ్ళిన వారు సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు కట్టపై వారి అన్నదమ్ముల యొక్క ద్విచక్ర వాహనం దుస్తులు చెప్పులు కనిపించాయని వారు తెలిపారు. అన్నదమ్ములు ఇద్దరు చెరువులోకి దిగారు అనుకొని ఎటు చూసినా కనిపించకపోవడంతో ఏమైనా ప్రమాదం జరిగిందేమోనని ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. దీంతో చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా ఆధ్వర్యంలో రాత్రి నుండి ఉదయం వరకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలో దింపి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో మృతదేహాలు లభ్యమైనట్లు ఎస్సై షేక్ నాగుల మీరా తెలిపారు. మృతదేహాలను బయటకు తీసి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు... ఇదిలా ఉండగా ఇదే నాగులవంచ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నకాల సమయంలో గేద చెరువులోకి దిగి ఒడ్డుకు రాకపోవడంతో దానిని తోలుకొద్దామని ఇదే గ్రామానికి చెందిన తోటకూరి జగన్ అనే యువకుడు చెరువులో దిగిన క్రమంలో లోపల కుపం లోకి వెళ్ళడం తో మృతి చెందారు ఒకేరోజు నాగులవంచ గ్రామంలోని అదే చెరువులో పడి ముగ్గురు చనిపోవడంతో నాగులవంచ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కూసుమంచి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :**

అప్పులబాధతో కూరగాయలు పండించి, వ్యాపారం చేసుకునే రైతు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూసుమంచి మండలంలోని ధర్మతండాలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు...ధర్మతండ గ్రామానికి చెందిన బానోతు బొజ్జ (45) తనకున్న ఎకరం భూమిలో కూరగాయలు సాగుచేస్తూ, వాటితో పాటు మార్కెట్ నుంచి కూరగాయలు తీసుకొచ్చి వ్యాపారం చేసుకుని జీవనం గడుపుతున్నాడు. ఈ క్రమంలో కూరగాయల వ్యాపారంలో నష్టం రావడంతో మనస్థాపానికి గురైన బొజ్జ ఆదివారం రాత్రి సుమారు 1గంట సమయంలో ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా సోమవారం చికిత్స పొందుతూ మరణించాడు. బొజ్జ కుమారుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ హాస్పిటల్ సమస్యల పరిష్కారం కోరుతూ 6వ తేదీన ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**- ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి శ్రీనివాస్ వెల్లడి**



**నేలకొండపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**

నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, ల్యాబ్ సమస్యలను పరిష్కరించాలని, చెరువుమాదారంలో పి.హెచ్.సి ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీన నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ పసుమర్తి శ్రీనివాస్ సోమవారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులకు వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించాలిని, చెరువుమాదారంలో పి.హెచ్.సి ని ఏర్పాటు చేయాలని, డాక్టర్ లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. క్రిటికల్ కేసులకు స్థానిక హాస్పిటల్ లోనే ట్రీట్మెంట్ ఇవ్వాలని వాటికి కావాల్సి న సదుపాయాలు కల్పించాలని, ప్రెగ్నెంట్ మహిళలకు స్కానింగ్ లు, గుండె ప్రమాదం కు సంబంధించిన స్కానింగ్, కిడ్నీ, లివర్, స్కానింగ్ లకు ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున రూ.2 లక్షలు విరాళంగా ఇస్తామని ఆయన చెప్పారు. గతంలో బీపీ మిషన్ లు, మందులు ఆమ్ ఆద్మీ పార్టీ తరపున నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి విరాళంగా అందజేసినట్లు ఆయన చెప్పారు. హాస్పిటల్ సమస్యల పరిష్కారం కోసం నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ నిరసన దీక్షకు నేలకొండపల్లి మండల, పట్టణ ప్రజలు తమ సంఘీభావాన్ని తెలపాలని ఆయన కోరారు.

# పేటలో పర్యటించిన డిడబ్ల్యూఓ స్వర్ణలత

**- తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం: డిడబ్ల్యూఓ**

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):**

తల్లిపాలు పుట్టిన బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, బిడ్డలకు వ్యాధినిరోధక శక్తి పెంచుతుందని డడబ్ల్యూఓ స్వర్ణలత పేర్కొన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని అశ్వారావుపేట సెక్టార్ పరిధిలోని గర్భిణీలకు సామూహిక సీమంతాల వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారం అందించడం, గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను జరిపారు. తల్లిపాల ప్రాముఖ్యతను డిడబ్ల్యూఓ వివరించి. తల్లిపాలు వలన పిల్లలకు కలుగు లాభాలను తెలియజేశారు. అనంతరం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను, స్థానిక అమ్మసేవా సదనంను డిడబ్ల్యూఓ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ముత్తమ్మ, సూపర్‌వైజర్‌లు పద్మావతి, సౌజన్య, రమాదేవి, వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.




# 22 తులాల బంగారం ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

**వైరా ఆగస్టు 4 ప్రభాతవార్త:**

వైరా బస్టాండ్ సమీపంలో రిటైర్డ్ ఎస్సై బి డికె రత్నం ఇంట్లో 22 తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈనెల ఒకటో తారీఖున వేలంగిని వెళ్లిన బి డి కె రత్నం తిరిగి సోమవారం ఇంటికి వచ్చి పనులు చేసుకున్న అనంతరం పరిశీలించగా సుమారు 22 తరాల బంగారం పోయిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు .రత్నం ఇంటి తలుపులు వేసినట్లే ఉన్నాయి తాళం తీయలేదు ఎక్కడ ఏమి పగల కొట్టలేదు కానీ ఇంట్లోనే ఉన్నవి మాయమవడం పట్ల ఆయన అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# విద్యుత్ ట్రాన్స్ఫారంలో రాగి తీగ చోరీ

**పినపాక ప్రభాతవార్త, ఆగస్టు 4:**



విద్యుత్ ట్రాన్స్ఫారంలో రాగి తీగ చోరీ జరిగిన ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది.స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామం గోదావరి ఒడ్డున ఉన్న లిఫ్ట్ వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారం లోని రాగి తీగను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి దొంగలించారు. సోమవారం ఉదయం లిఫ్ట్ వద్దకు వెళ్లిన రైతులు రాగి తీగ దొంగిలించడాన్ని గమనించి సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. ఘటనపై స్పందించిన ఇ బయ్యారం ఎస్ ఐ సురేష్ ఘటన పై దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లాడ వైద్యాధికారి సస్పెన్షన్...?

**ఖమ్మం, ఆగస్టు 04, పభాతవార్త :**

తల్లాడ వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్‌ను సస్పెన్షన్ చేస్తూ హెల్త్ డైరెక్టర్ నుండి ఆదేశాలందాయి. పది రోజుల క్రితం తల్లాడకు చెందిన కందుల శ్రీదేవి జ్వరంతో మృతిచెందగా నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తూ ఆదేశాలందినట్లు తెలిసింది. ముందుగా శ్రీదేవి తల్లాడలో వైద్యం చేయించుకున్న అనంతరం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ అయి రెండో రోజు మరో రోజు ఆసుపత్రిలో జాయినై చికిత్స పొందుతూ మృతిచెందగా కేసు విషయంలో నిర్లక్ష్యం తో పాటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదనే ఆరోపణతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నివేదికలు అందడంతో కలెక్టర్ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని హెల్త్ డైరెక్టర్‌కు సమాచారం ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**కరకగూడెం,ప్రభాతవార్త:**



విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని భట్టుపల్లి గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బిలపాటి నరేందర్ (20) తమ వ్యవసాయ మోటార్ వద్దకు వెళ్లి విద్యుత్ లైనుకు వైర్లు కరెంటు తగిలించి తీగను పక్కనే వున్నా ఫెన్సింగ్ వైర్ల పై పడివేసి ఉండడంతో దాన్ని చూసుకోకుండా, దాటే క్రమంలో దానికి ఎర్త్ రావడంతో ప్రమాదవశత్తు అక్కడికక్కడే చనిపోయాడు. పోస్టుమాతం నిమిత్తం మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి వి ఎన్ రావు తెలిపారు.




# కారుని ఢీకొట్టిన బస్సు

**- యువకుడు మృతి**



**కొణిజర్ల ఆగస్టు 04 ప్రభాతవార్త :**

అతివేగంగా బస్సు నడుపుతూ కారును ఢీకొట్టడంతో అక్కడికక్కడే యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలో పల్లిపాడు వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. పోలీస్ వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నమునగాలగ్రామంలో నివాసం ఉంటున్న (వైరా వాసి) రాయల కళ్యాణ్ తండ్రి కృష్ణయ్య (వయసు 19) మండల పరిధిలో గల కలం కార్ గ్యారేజ్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటాడు. ఎప్పటిలా ఆదివారం కూడా గ్యారేజ్ లో పని ముగించుకొని గిజీ26జీ4382 నెంబర్ గల కారులో అర్థ రాత్రి సుమారు 11:30 సమయంలో తిరిగి తన ఇంటికి వైరా వైపుకు వస్తున్న క్రమంలో పల్లిపాడు గ్రామ సెంటర్ వద్దకు వస్తుండగా, ఎదురుగా వైరా వైపునుండి ఖమ్మం వైపుకు వస్తున్న తిశి 37గిశి1315 నెంబర్ గల బిఎస్ఆర్ ట్రావెల్ బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కారును ఢీకొట్టడంతో కారులో ఉన్న యువకునికి తీవ్ర గాయాలు, రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినాడు. వెంటనే స్థానికులు పోలీసు వారికి సమాచారం అందించడంతో వారు వచ్చి ట్రాఫిక్ను పునరుద్ధరించి, మృతున్ని శవ పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తాత తెగుళ్ల కోటేశ్వరావు స్థానిక కొణిజర్ల పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై జి సూరజ్ తెలిపారు. పెళ్లి వయసుకు వచ్చిన యువకుడు యాక్సిడెంట్లో ఊహించని రీతిలో మృతి చెందడంతో వైరా, చిన్నమునగాల గ్రామాల్లో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో మిన్నంటి, పలువురిని కంటతడి పెట్టించి, విషాదఛాయలు అలుముకున్నాయి.




# బైక్‌ను ఢీ కొట్టిన లారీ

**- వ్యక్తి మృతి**

**కొణిజర్ల ఆగస్టు 04 ప్రభాతవార్త :**

బైక్‌ను లారీ ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన. సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం.కారేపల్లి మండలం, మామిడి గుండాల గ్రామానికి చెందిన ముక్తి గోపతి (వయసు 38)అనే వ్యక్తి సోమవారం సాయంత్రం 6గంటల సమయంలో వైరా వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తుండగా కొణిజర్ల ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోకి రాగానే ఓ లారీ అతి వేగంగా వచ్చి బైక్ ను వెనుక నుండి ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి మృతుణ్ణి శవ పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినామని స్థానిక ఎస్సై జి సూరజ్ తెలిపారు. ఇట్టి ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటిడిఏ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి,తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూసమస్యలు,కిరాణాషాపులు ,ఫ్యాన్సీ స్టోర్ల రుణాల కొరకు, ట్రై కార్ ద్వారా లభించే సబ్సిడీ రుణాల కొరకు, సౌర విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుట కొరకు కరెంటు, బోరు మోటారు



ఇప్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు ,గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించుట కొరకు, పైచదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గురుకుల పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో దాదాపు 150 పైగా దరఖాస్తులు వచ్చాయని, గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడిఎంహెచ్ ఓ సైదులు,ఎస్ఓ భాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పివిటిజి అధికారి రాజారావు, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, జేడీఎం హరికృష్ణ , సిబ్బంది భార్గవి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5వ తారీఖు యుఎస్పిసి ధర్నాను జయప్రదం చేయండి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ఏహెచ్ఎస్ ఆర్లగూడెం పాఠశాలలో భోజన విరామ సమయంలో యూఎస్పీసీ కరపత్రాలను సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలని పిఆర్సి నివేదికను ప్రకటించాలని పెండింగ్ బిల్ అన్నిటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గవర్నమెంట్ మరియు లోకల్ బాడీ టీచర్లకు ప్రమోషన్ షెడ్యూల్ విడుదల చేసి ప్రమోషన్ ప్రక్రియను వేగవంతం చేసినప్పటికీ గిరిజన



సంక్షేమ శాఖ టీచర్లకు ప్రమోషన్ షెడ్యూలు రాకపోవడం బాధాకరమని, ప్రతి సందర్భంలో ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లకు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ అన్యాయం చేస్తుందని,గవర్నమెంట్ మరియు లోకల్ బాడీలో ఉన్న టీచర్లందరికి పిఈటిలకు పండిట్లకు అప్ గ్రేడేషన్ చేసి గిరిజన సంక్షేమ శాఖలో ఇంతవరకు చేయకుండా ఉండడం ప్రజా పాలన ఎంత బాగా జరుగుతుందో అర్థమవుతుందని అన్నారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో 2008 డీఎస్సీ కాంట్రాక్టు టీచర్లను 2025 ఫిబ్రవరిలో అపాయింట్ చేసుకుని ఇప్పటివరకు ఆరు నెలలకు కూడా వారి గౌరవ వేతనం తీయించుకోవడం గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా అర్థం అవుతుందని, ఇప్పటికైనా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చొరవ తీసుకొని ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, గిరిజన ప్రాథమిక పాఠశాలకు స్కావెంజర్లు నియమించాలని కోరారు. యూఎస్పిసి అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కాంట్రాక్ట్ పద్ధతుల పని చేస్తున్న కేజీబీవీ యుఆర్ఎస్లలో సిఆర్టి లకు గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టి లకు మినిమం టైం స్కేల్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే .వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.రామచంద్, ఏ.హెచ్.ఎస్ ఆర్లగూడెం ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




## భద్రాద్రి దేవస్థానంలో మరో రెండు కియాస్క్ సేవలు ప్రారంభం

**-ప్రారంభించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి**



భద్రాచలం, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం డిజిటల్ సేవల వినియోగంలో భాగంగా సోమవారం ఫెడరల్ బ్యాంక్ ఆధ్వర్యంలో దేవస్థానానికి సమర్పించిన రెండవ క్రియాస్క్ మిషన్లను దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి ప్రారంభించారు. ఆ తర్వాత అనేకమంది భక్తులు కియాస్క్ మిషన్ ఉపయోగించి తమకు కావాల్సిన ప్రసాదాలను పొంది ఈ సేవ చాలా ఉపయోగంగా ఉందని సంతృప్తి చెందారు. నిమిషంలోపే మేము టోకెన్ పొంది ప్రసాదం స్వీకరించే విధంగా ఉన్నదని, మా సమయం కూడా ఆదా అయిందని భక్తులు తమ అభిప్రాయా న్ని తెలియజేశారు. ప్రారంభోత్సవంలో ఆలయ ఈఈ రవీంద్రనాథ్, ఏఈఓ శ్రవణ్ కుమార్, ఫెడరల్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని సి.కత్తి గూడెంలో ఆదివాసులతో గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకుల సమావేశంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజానీకం అంత జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని, ఆదివాసి ఉద్యోగస్తులకు ఆప్షనల్ హాలిడే ప్రకటించాలని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర, చర్లవర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఇర్పఅరుణ్ కుమార్, ఇర్ప తులసమ్మ, కొమరం నాగేశ్వరరావు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## నాలుగు బంగారు పతకాలు సాధించిన డి.వి.శంకర్ రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆగస్టు 2వ తారీఖు నుండి ఆగస్టు 7 వరకు కేరళలో నిర్వహించే జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్కు చెందిన డివి శంకర్రావు అనే 73 సంవత్సరాల క్రీడాకారుడు బైపాస్ సర్జరీ అయినా కూడా లెక్కచేయకుండా 6 నెలల ఆనతి కాలంలోనే జిల్లా రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించడమే కాకుండా జాతీయస్థాయిలో 83 కేజీల విభాగంలో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది. స్క్వాట్స్ విభాగంలో 60 కేజీలు బరువెత్తి బంగారు పతకం, మరియు బెంచ్ ప్రెస్ విభాగంలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం , మరియు డెడలిఫ్ట్ విభాగంలో 100 పేజీల బరువెత్తి బంగారు పతకం ఈ మూడు కలిపి 220 కేజీల బరువెత్తి టోటల్ మొత్తం మీద కూడా కలిపి మరో బంగారు పతకం రావడం చేత తెలంగాణ రాష్ట్రానికి నాలుగు బంగారు పతకాలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డివిశంకర్ రావు మాట్లాడుతూ .. నన్ను అతి తక్కువ ఆరు నెలల ఆనతి కాలంలోనే బైపాస్ సర్జరీ అయినప్పటికీ దాన్ని దృష్టిలో ఉంచుకొని కూడా నాకు కఠోర శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ జివి రామిరెడ్డికు, మరో ఇంటెన్సివ్ ట్రైనర్ అయినటువంటి డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్కు దీనికి సహాయ సహకారాలు అందించిన మహంతి వెంకటకృష్ణాజీకి, గుగులోతు శోభన్నాయక్కు, శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాద్రి కళాభారతి, వాకర్స్ అసోసియేషన్, పట్టణ ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ ప్రారంభం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి అనుమతితో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్ ప్రోత్సాహంతో డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆఫర్ ద్వారా వెయిట్ లిఫ్టింగ్ సెట్ను ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్ఎం ఏ.వీ.రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ ఇవ్వడానికి ఎంతో నైపుణ్యం కలిగిన నేషనల్ మెడలిస్ట్, కోచ్ ట్రైనర్గా చేసిన, ప్రస్తుతం స్కూల్లో పిడిగా పనిచేస్తున్న చైతన్యను శిక్షణ ఇవ్వడానికి నియమించడం జరిగిందని, గతంలో స్కూల్లో వెయిట్ లిఫ్టింగ్ పరికరాలు లేకపోవడం వలన గడ్డ పార తో శిక్షణ ఇచ్చారని, అలా పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి, వెనువెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి, దుమ్ముగూడెం స్కూల్కు వెయిట్ లిఫ్టింగ్ పరికరాలు వచ్చే విధంగా కృషి చేశారని తెలిపారు. అలాగే గత సంవత్సరం దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కరుకు, ధనుష్, పొడకలపల్లి, దివాకర్ మరియు ప్రైవేట్ స్కూల్ విద్యార్థి నౌషిక్ వారిని డిస్ట్రిక్ట్ లెవెల్ వెయిట్ లిఫ్టింగ్లో ప్రథమ స్థానం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. పిల్లల పట్ల శ్రద్ధ, క్రీడల లో వారికి ఆసక్తి కనపరిచే విధంగా మోటివేషన్ చేస్తున్న పిడి చైతన్యను స్కూల్ సిబ్బంది, స్కూల్ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లలు అభినందించారు.



## మద్యం దుకాణం ఏర్పాటుపై గ్రామసభ ఆమోదం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం మద్యం దుకాణం అనుమతిపై పెసా గ్రామసభ జరిగింది. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎన్.వివేకరామ్ అధ్యక్షతన ఏ4 మద్యం దుకాణాల అనుమతుల కొరకు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ములకపాడు పంచాయతీ ఓటర్లు పాల్గొన్నారు. కోరం ఉన్నందున ఏ4 మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతికి గ్రామసభ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు, ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలు అన్నిట్లలో విఫలం .....

రుద్రంపూర్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

సొంతింటి కల నెరవేర్చలేకపోవడం ఇన్కమ్ టాక్స్ రద్దు చేయించకపోవడం మారు పేర్ల సమస్యను తీర్చలేకపోవడం ఇలా ఒక్కటేమిటి అన్ని విషయాల్లో గుర్తింపు ప్రాతినిథ్యం వహిస్తున్న సింగరేణి కార్మిక సంఘాలు విఫలం విఫలం చెందాయని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే 5 ఇంక్లైన్ గని వద్ద హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ను నిర్వహించారు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఎస్ అధ్యక్షులు తిప్పారపు సారయ్య, రియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ... దాదాపు ఏడు సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించకపోపోతే పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా కానీ మేనేజ్మెంట్ వైఖరిలో మార్పు లేకపోవడంవల్ల, లోప భుఇష్టమైన సర్క్యులర్లతో కార్మిక వర్గాన్ని అన్యాయం చేస్తూ మేనేజ్మెంట్ చేపట్టే చర్యలకు వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులకు తెలియజేయడం జరిగిందని. గుర్తింపు ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి, వైఫల్యాల కారణంగా కార్మికులు పలు రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని. ఎన్నికల సమయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక మాయమాటలతో మభ్యపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. దానికి ఉదాహరణగా మేనేజ్మెంట్ తో అగ్రిమెంట్ చేశామని చెప్పిన తెల్లారే క్యాంటీన్లు ప్రైవేట్ పరం చేయడం, మెడికల్లో అన్ఫిట్ చేసి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వకుండా డెసిగ్నేటెడ్ కార్మికులను జనరల్ అసిస్టెంట్



ఫస్ట్ కేటగిరి చేయడం, పారదర్శకత లేని పివికే సొసైటీ గురించి, ఇంక్రిమెంట్లు కల్పించడంలో విఫలం కావడం ,రెండు కోటర్లు ఉన్నాయని సాకుతో ఒక కోటర్ హ్యాండ్ ఓవర్ చేసిన కార్మికుల జీతాల నుంచి పీనల్ రెంట్ రూపంలో విధించే కోత గురించి ప్రస్తావించడం, ఏళ్ల గడుస్తున్నా జూనియర్ అసిస్టెంట్ ఎగ్జామినేషన్ నిర్వహించకపోవడం, వికే ఓసి ప్రారంభించడంలో అలసత్వం ప్రదర్శించడం. డిప్యూటేషన్ల దందాను నిలిపి వేయించడం లో విఫలం కావడం, లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేయడం అన్నారు. ఈ వైఫల్యాలను ఎత్తి చూపేదందుకే నిరసన కార్యక్రమాల్లో భాగంగా పి వి కే గని వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేయడం జరిగింది ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, పిట్ సెక్రెటరీ చిట్టిబాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందీప్, ఆర్ సి హెచ్ పి ఫీట్ సెక్రటరీ పూర్ణచందర్, వర్క్ షాప్ పిట్ సెక్రటరీ అబ్దుల్ కరీం, కొత్తగూడెం ఏరియా కన్వీనర్ చంద్రశేఖర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, అనిల్, రెడ్డి ,కిరణ్ ,కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ యాకూబ్, ఇతర కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సౌత్ ఇండియా కుంగ్ ఫూ కరాటే పోటీలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

సౌత్ ఇండియా కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం ఖమ్మంలో జరిగాయి. ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పలు విభాగాలలో జరిగిన పోటీలలో సత్తా చాటి పతకాలు గెలుపొందారు. అండర్17 బాలుర "కటాస్"విభాగంలో కే.లిఖిత్ చరణ్ బంగారు పతకం, అండర్ 10 బాలుర విభాగంలో బి.భాను కృష్ణ, "కటాస్" విభాగంలోవెండి పతకం గెలుపొందారు, బాలికల విభాగంలో " అండర్ 8లో ఎస్.షణ్ముఖశ్రీ, అండర్ 10లో సిహెచ్ సాత్విక, అండర్ 12లో వి.శరణ్యలు "కటాస్" విభాగంలో జరిగిన పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు గెలుపొందారు. మార్షల్ ఆర్ట్ శిక్షకురాలు పెదపాటి నిహారిక వద్ద శిక్షణ పొందుతున్న వీరు గతంలో కూడా పలు రాష్ట్ర ,జాతీయ స్థాయి, కుంగ్ ఫూ కరాటే పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. పతకాలు





గెలుపొందిన క్రీడాకారులను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు. ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె షబ్బీర్ పాషా, జిల్లా కుంగ్ ఫూ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ .ఆదినారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రాజా, సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్, కోచ్లు పలువురు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెల 11న స్పాట్ కౌన్సెలింగ్, ప్రవేశం

రుద్రంపూర్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 11 న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ 2025లో ఉత్తీర్ణులైన వారు, పాలిసెట్ రాయిని వారు పదో తరగతిలో ఉత్తీర్ణులై ఉన్న విద్యార్థులు(మొదటి ప్రాధాన్యత పాలిసెట్ రాసిన వారికి ఉంటుంది) ఈ నెల 5 నుండి 10 తారికు సాయంత్రము 4 గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు పత్రంతో పాటు అన్నీ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జత చేయాలనీ కూడా సుచించారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని, స్పాట్ అడ్మిషన్ల పొందినవారు తప్పనిసరిగా ఒరిజినల్ టీసీతో పాటు ఇతర ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు ప్రతిభ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ ,జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం ముగిసిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ చంపియన్షిప్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 40 మంది పాల్గొని 26 పతకాలు గెలుపొందారని ఇందులో 6 బంగరు పతకాలు ,14 రజిత పతకాలు ,6 కాంశ్య పతకాలు ఉన్నాయని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహీధర్ తెలిపారు. ఈ సందర్భముగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. సారంగపాణి, భద్రాద్రి జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, బద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జి .యుగంధర్ రెడ్డి, కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టపు రాదాకృష్ణ పతకాలు పొందిన విజేతలను, కోచ్ లు పి .నాగేందర్ ,జె.గిరి ప్రసాద ,డి .మల్లికార్జున్ ,నాగరాజు , శ్వేత లను అభినందించడం జరిగింది.

## - విజేతల వివరాలు...

భద్రచలం కు చెందిన ఎం.శ్రీ విద్య దొర 80 మీటర్ల హర్డిల్స్ లో బంగారుపతకం ,కొత్తగుడెం కు చెందిన సక్ .రియస్ పాషా డిస్కస్ త్రో లో బంగరు పతకం ,ఎం.సంగీత 10 కిలోమీటర్ల నడక పోటిలలో బంగారుపతకం , ఎం అఖిల్ 3000 మీటర్ల పరుగుపందెం లో బంగరు పతకం ,ఎం.ఇందు 1500 పరుగుపందెం లో బంగరు పతకం ,పాల్వంచ కు చెందిన బి.సిద్ధివినాయ్ హైజంప్ లో బంగరు పతకం జె.దీక్షిత 60




మీటర్ల పరుగు పండెం లో రజిత పతకం ,ఎం.ఇందు 1500 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,పాల్వంచ కు చెందిన ర్ .అభినవ నాయక్ ,110 మీటర్ల హర్డిల్స్ మరియు 400 మీటర్ల హర్డిల్స్ లో రెండు రజిత పతకలు ,పి .ఉష రాణి 5000 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం , టి ,చంద్రకళ ,డిస్కస్ త్రో లో రజిత పతకం , ఎం.పవన్ హైజంప్ లో రజిత పతకం భద్రచలేం కి చెందిన బి.పృద్వీక, ట్రైయాతలాన్ మరియు కిడ్స్ జవెలిన్ త్రో లో రెండు రజిత పతకలు ,భద్రాచలేం కు చెందిన సక్ .అమ్రిన్ 100 మీటర్ల హర్డిల్స్ మరియి జవెలిన్ త్రో లో రెండు రజిత పతకాలు , ఎం.సోమరాజ్ ట్రిపుల్ జంపు లో రజిత పతకం ,వర్స రాజు 800 మీటర్ల పరుగు పందెం లో రజిత పతకం , 4100 మీటర్ల రిలే పరుగుపందెం లో అభినవనాయక్ ,సిద్ది వినయ ,మనోజకుమార్,డీకేశ్ సౌమిత లు రజిత పతకాలు , పాల్వంచ కు చెందిన బి .డీకేశ్ సౌమిత ,110 మీటర్ల హర్డిల్స్ లో కాంశ్య పతకం ,బి .సిద్ది వినయ ,ట్రిపుల్ జంపు లో కాంశ్య పతకం ,ఎం.పవన్ 400 హర్డిల్స్ లో కాంశ్య పతకం , కాచనపల్లి కి వై .శృతి హసన్ ట్రైయాతలాన్,కాంశ్య పతకం ,కిన్నెరసాని కి చెందిన డి.లోకేశ్ ట్రైయాతలాన్ లో కాంశ్య పతకం .కొత్తగుడెం కు చెందిన ఎం.సింధు 400 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం గేలుపొందారని తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ ఎంపికలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపికలను ఈ నెల 10 తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో 11 నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలను, ఓపెన్ విభాగంలో మహిళా, పురుష జట్లను ఎంపిక చేయనున్నట్లు ఉమ్మడి అసోసియేషన్ భాద్యులు ఓలేటి సాంబమూర్తి, బట్టు ప్రేమ్ కుమార్లు తెలిపారు. ఇక్కడ ఎంపికైన జట్లు త్వరలో ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీల్లో జిల్లాజట్లకు ప్రాతినిధ్యం వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 10 తేదీన ఉదయం 9 గంటలకు జనన ధృవీకరణ పత్రంతో పాటు ఒక పాస్ పోర్టు సైజు ఫొటోతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రిపోర్ట్ చేయవలసినదిగా కోరారు. మిగతా వివరాలకు 9848408335 నంబర్ కు సంప్రదించవలసినదిగా తెలిపారు.

# క్రమంగా బడుల సందర్శన




కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ ప్రతిరోజు క్రమంగా పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ తనదైన శైలిలో అకాడమిక్ రంగాభివృద్ధికై కృషి చేస్తున్నారు. సోమవారం చిట్టి రామవరం తండాలోని ప్రభుత్వ పాఠశాలను, నేతాజీ రామవరంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే విధానాలను, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సాధ్యమయ్యే రీతుల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే కృషి చేయాలన్నారు. విద్యార్థులే మనకు వీఐపీలు కావున వారు ఉన్నత వ్యక్తిత్వాలను పొందేలా కృషి చేయాలన్నారు.

# భద్రాద్రి డిఈఓ గా నాగలక్ష్మీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారిగా జడ్పీ సీఈవో నాగలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. డిఇఒ



వెంకటేశ్వర చారి గత నెల 31వ తేదీన పదవి విరమణ చేయడంతో జిల్లాలోని డీఈవో పోస్ట్ ని భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్కు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జడ్పీ సీఈవో నాగలక్ష్మికి జిల్లా విద్యాశాఖ అధికారులుగా అదనపు బాధ్యతలను కలెక్టర్ అప్పజెప్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పాల్వంచ కేటీపీఎస్‌లో మరో రెండు విద్యుత్ ప్లాంట్‌లు నిర్మించాలి.



పాల్వంచ టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

స్థానిక కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్ పాండు రంగా పురం సెంటర్ నందు కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు రిటైర్డ్ ఫోర్ మెన్ జమ్ముల సీతారామరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ అవగాహనా సదస్సులో వక్తలు చైర్మన్ జమ్ముల సీతారాం రెడ్డి, కన్వీనర్ మంగీలాల్ దీఈ మాట్లాడుతూ.... పాల్వంచలో 800 మెగావాట్ల చొప్పున రెండు యూనిట్లను విద్యుత్ కేంద్రం స్థాపించటం ప్రభుత్వానికి పెద్ద భారమేమి కాదని, పాల్వంచకు కూతవేటు దూరంలో కిన్నెరసాని ప్రాజెక్టు ఉందని, పాల్వంచ చుట్టు కొత్తగూడెం, కోయగూడెం, మణుగూరు, ఇల్లందు ఇలా సింగరేణి బొగ్గు అందుబాటులో ఉంది కావున మూసివేసిన పాత ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, అంతే కాక గత కొద్ది రోజులుగా సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి, స్థానిక నియోజక వర్గ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు, స్థానిక జిల్లా కలెక్టర్. ఇద్దరూ చీఫ్ ఇంజనీర్స్‌కి కూడ వినతి పత్రాలు అందించడం జరిగినదని తెలియజేసినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాష్ట్రానికి ఉత్తమ విద్యుత్ కేంద్రంగా పేరు గావించిన పాల్వంచ కేటీపీఎస్ పాత ప్లాంట్ మూసివేసిన తర్వాత మెల్లి మెల్లిగా పాల్వంచ యొక్క వైభవం తగ్గుముఖం పట్టింది, తిరిగి మళ్లీ పూర్వ వైభవం రావాలంటే కచ్చితంగా ఆ స్థానంలో 8వ దశ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశములో అన్ని యూనియన్లు, అసోసియేషన్ నాయకులు కొత్త ప్లాంట్ ఆవశ్యకత గురించి కార్మికులకు, ఉద్యోగులకు, ఆర్టిసన్స్‌కు అవగాహన కలిగించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి...

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి**

**- అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**




పాల్వంచ టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాల్వంచ తహసీల్దార్ ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ... పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్ఛిన్నమవుతున్నాయని వెంటనే ఎమ్మార్వో ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, సంజయ్, మహేష్, నవీన్, వంశీ, నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి

**- మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి**



ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, రాష్ట్ర నాయకురాలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, మండల అధ్యక్షులతో సమావేశాలు ఉంటాయన్నారు. స్థానిక ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని గుర్తుచేశారు. ఈ సమావేశంలో నాయకులు తాండ్ర రాంబాబు, శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చంద్రరావు, పుష్పాల హనుమంతు, గ్రామకమిటీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## చేతవాగులో ఉచిత వైద్యశిబిరం

ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మండల పరిధిలోని రావన్నగూడెం పంచాయతీ చేతవాగులో మంగపేట పీహెచ్సీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు సాయి కల్యాణ్ గ్రామంలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. సీజనల్గా వచ్చే జలుబు, జ్వరాలు, బీపీ వంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించి జ్వరపీడితులకు మలేరియా, డెంగ్యూ టెస్టు చేయించారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తిచెందకుండా బ్లీచింగ్ చల్లించుకోవాలని, టైర్లు, డబ్బాలు, నీటితొట్లలో నీరు నిల్వలేకుండా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీకృష్ణ, ధనలక్ష్మి, ఏఎన్ఎం గీత, ఎంఎల్‌హెచ్పీ అఖిల్, ఆశాలు పాల్గొన్నారు.




## సింగరేణి డైరెక్టర్ వెంకన్న జాదవ్ పరామర్శించి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు

కొత్తగూడెం టౌన్ ఆగస్టు4 ప్రభాతవార్త:



గార్ల మండలం సీతంపేట గ్రామంలో కిషన్ యాదవ్ నాయక్ సింగరేణి డైరెక్టర్ కోల్ మూమెంట్ వెంకన్న జాదవ్ల తండ్రి కృష్ణ నాయక్ జాదవ్ గత నెల 27వ తేదీన మృతి చెందారు. సోమవారం వారి స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు, నాయకులు వారిని పరామర్శించారు కృష్ణ జాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి లైసెన్ ఆఫీసర్ మధుసూదన్ చిన్ని మనీష్ విక్టర్ ఊట్ల గణేష్ మొగిలి పాక రవి సుమన్ పాల్గొన్నారు




## నంది వీరభద్రం మృతికి కొత్వాల సంతాపం

పాల్వంచ టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:



పాల్వంచకు చెందిన ప్రముఖ సౌండ్ అండ్ డెకరేటర్స్ అధినేత నంది వీరభద్రరావు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి 5వ వార్డు గాంధీనగర్‌లోని ఆయన స్వగృహంలోని వీరభద్రరావు మృతదేహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

**- కేటీపీఎస్ ఫోర్ మెన్ రామ్ లీలా ప్రసాద్ దశదినకర్మల్లో పాల్గొన్న కొత్వాల**

కేటీపీఎస్ గ్రేడ్ వన్ ఫోర్‌మెన్ రామ్‌లీలా ప్రసాద్ ఇటీవల మరణించారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కొత్తపల్లి సోమయ్య, కందుకూరి రాము, కటుకూరి శేఖర్, కత్తి శ్రీను, కొమ్మురపు ఆదమ్, సీతారాములు, ప్రసాద్ కుటుంబ సభ్యులు, నందిగామ జయరాజు, కేసుపాక లక్ష్మీ, కోట వెంకటేశ్వర్లు, నంది శివ, నంది జగదీష్, అన్వర్, బాబా, యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న పోడు భూములన్నింటికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

**- మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు**

ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :

సాగులో ఉన్న పోడుభూములన్నింటికీ హక్కు పత్రాలు కల్పించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం ములకలపల్లి పోడు సమస్యలపై ఐటిడిఏ పి.ఓ. రాహుల్ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా పోడుసాగు చేసుకుంటున్న ఆదివాసీలపై సర్వే కాలేదని పేరుతో సాగుకు ఆటంకం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అటవీ హక్కుల చట్టాన్ని నీరుగారిచే విధంగా ఫారెస్ట్ అధికారుల వ్యవహార శైలి ఉన్నదన్నారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఆదివాసులు అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తుండగా వారి భూములను గుంజుకున్న కుట్రలో భాగంగా ఫారెస్ట్ అధికారులు సాగుకు ఆటంకం కలిగిస్తున్నారని, ఈ భూములు పేదల నుండి గుంజుకున్న భూములను కార్పొరేట్లకు కట్టబెడతారాని ప్రశ్నించారు. ఇలానే కొనసాగిస్తే భవిష్యత్తులో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య, రైతు సంఘం నాయకులు ఊకంటి రవికుమార్, సాగుదారులు బూరం నాగబాబు, సిద్దిని రమణ, సోమయ్య, నాగమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## పలు సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి సిపిఐ వినతి

**- సమస్య పరిష్కరించేంతవరకు పోరాటం సిపిఐ మండల కార్యదర్శి యంగల**



**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు సిపిఐ అలుపు పెరగని పోరాటాలు చేస్తూనే ఉంటుందనీ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు అన్నారు. మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ.. చిరునీముల 11 వ వార్డు లో విద్యుత్ స్తంబాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, శ్రీ దుర్గ పిక్చర్స్ ప్యాలెస్ పక్కన ఉన్న ఆక్రమిత పంట కాలువను పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాతకం గా మొదలు పెట్టిన ప్రజావాణి కార్యక్రమం అధికారులు టైమ్ పాస్ కార్యక్రమం గా మారిదని విమర్శించారు. ప్రజావాణి లో అందజేసిన పలు సమస్య లను పరిష్కరించడం లో అధికారులు విఫలమయ్యారని అన్నారు. కొందరు అధికారులు ప్రజా సమస్యలు పై పోరాడుతున్న కమ్యూనిస్ట్ పార్టీ ల పై, నాయకుల పై అవాకులు చెవాకులు పెలుతున్నారని అన్నారు. ఈ పద్దతి మార్చుకోకుంటే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. గతంలో ప్రజావాణి లో ఇచిన సమస్యలకు రాత పూర్వక సమాధానం ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆ కె న పవన్, డి హెచ్ పి ఎస్ నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐని బలియమైన శక్తిగా నిలబెడదాం

**- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా**



**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త :**

ఖమ్మం రూరల్ , ఎదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ పార్టీని బలీయమైన శక్తిగా నిలబెట్టేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా అన్నారు. సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల సిపిఐ నేత చిదుముల బాబు రెడ్డి నివాసంలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన పార్టీ సభ్యులు, సానుభూతిపరులకు కౌన్సిల్ రెండు నిమిషాలు సంతాపం వ్యక్తం చేసింది. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.... రాబోవు స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై సంస్థాగత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా బాధ్యత తీసుకొని ప్రజల నమ్మకాన్ని చురుగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , అజ్మీర రామ్మూర్తి ,సిద్ధినేని కర్ణ కుమార్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య , ఉన్నం రంగారావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శులు కలింగి మోహన్ రావు , బానోతు రామ్మూర్తి తదితరులు పాల్గొనాన్నరు.

## సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఐఎన్టియుసి



**రుద్రంపూర్, ఆగస్టు4 ప్రభాతవార్త:**

స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిలో కోర్ కమిటీ సమావేశం జరిగిందని తెలియజేశారు. అందులో ముఖ్యంగా ఉద్యోగుల సొంత ఇంటి కల , పెర్క్స్ పై ఆదాయపన్ను రాయితీ , సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి విఫలం అయిందని తెలియజేస్తూ సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని తెలియజేశారు. అదేవిధంగా 14 వ తారీకు రోజున జి.ఎం కార్యాలయం ముట్టడికి ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్మికుల పక్షాన ఎప్పుడు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , నాయకులు పోశం శ్రీనివాస్ , అశ్వక్ , మల్లారపు కొమరయ్య , సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసీ ) , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఐ.ఎన్.టి.యు.సి వివిధ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జి.ఎం కు కృతజ్ఞతలు



**రుద్రంపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్నటువంటి పి.వి.ఎన్ సెంటనరీ కాలనీలో సోమవారం ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మాణం కోసం ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్ భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా కాలనీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులందరి శ్రేయసు కోసం తెలంగాణ సాంప్రదాయాల ప్రకారం పోచమ్మ తల్లి దేవాలయం ఏర్పాటు కొరకు సమాలోచన చేయడం జరిగింది. కాలనీలో సి.ఈ.ఆర్ క్లబ్ , స్విమ్మింగ్ పూల్ , వాకింగ్ ట్రాక్ , ఓపెన్ జిమ్ లాంటి వివిధ మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు ఐఎన్టీయూసీ అభ్యర్థన మేరకు జి.ఎం షాలెం రాజు సానుకూలంగా స్పందించి తొందరలో కాలనీలో అన్ని మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారని స్థానిక కాలనీవాసులు తెలియజేశారు. కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు , పోచమ్మ తల్లి దేవాలయం రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ , సీ.ఎండి బలరాం కు , సింగరేణి డైరెక్టర్ల కు , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , జి.ఎం శాలెం రాజు కు , ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రహల్లాద , నరసింహారావు , డీ.జీ.ఎం సోమశేఖర్ , ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు, కాలనీ కుటుంబ సభ్యులు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కోటి , రమేష్ , నవీన్ , రామకృష్ణ , అఫ్రోజ్ , రత్నాకర్ , పొట్టి కిరణ్ , దావూద్ , మోహన్ , గుమ్మడి వెంకటేశ్వర్లు , సందీప్ , రాజశేఖర్ , ఈశ్వర్ , హరికుమార్ , షట్రక్ బాబు , రాజేందర్ , ఇక్బాల్ , శ్రీను , మురళి , తిరుపతి ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఆయిల్ పామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్ర

**బోనకల్, ప్రభాతవార్త:**



మధిర డివిజన్ పరిధిలో బోనకల్ మరియు చింతకాని మండలాల రైతులకు ఆయిల్ పామ్ సాగుపై, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ రైతు విజ్ఞాన యాత్ర లో సత్తుపల్లి మండలంలో బేతుపల్లి గ్రామంలో గల ఆయిల్ పామ్ తోటలను సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర గారి ఆధ్వర్యం లో సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగులో అనుభవజ్ఞులైన రైతుల ద్వారా వారు చేపట్టే యాజమాన్య పద్ధతులు మరియు ఆయిల్ పామ్ సాగు చేయడం వలన పొందే ప్రయోజనాలు గురించి తెలియజేయడం జరిగింది. ఆయిల్ పామ్ లో సాగు చేస్తున్నటువంటి అంతర పంటల సాగు వక్క, మిరియాలు, కోకో వంటి పంటల సాగు మరియు పొందే ఆదాయం గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా దమ్మపేట మండలం లో గల అప్పారావుపేట నందు గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో రైతులకు ఫ్యాక్టరీ సిబ్బంది ద్వారా ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి విధానం మరియు ఆయిల్ దిగుబడి గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ రైతు విజ్ఞాన యాత్రకు వచ్చిన రైతులు, ఈ క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వలన ఆయిల్ సాగు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్ బోనకల్, సోములపల్లి మానసచింతకాని, ఉద్యాన వన అధికారిమధిర విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, బోయినపల్లి రాము, మురికిపుడి తేజ, బద్దల కార్తీక్, ధారగాని కళ్యాణి, షేక్ అయేషా ఫాతిమా, ఎమ్.డి తాహియా నౌషీన్, ఆయిల్ పామ్ ఏరియా అధికారి బి. నరేష్ మరియు బోనకల్, చింతకాని మండలాల రైతులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన ఆదివాసీ జెండా ఎగరాలి



**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామానా ఆదివాసి జెండా ఎగరాలని, ఆదివాసీ దినోత్సవ ప్రాముఖ్యతను చాటలని ఆదివాసి హక్కులను కాపాడాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు. సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉదయం 7 గంటలకు, పంచాయితీలో ఉదయం 8 గంటలకు, మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు, నియోజకవర్గం లో ఉదయం 10 గంటలకు హాజరై ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యతగా ఉండాలి

-కల్లూరు వంటి పాఠశాలల్లో జరుగుతున్న పరిణామాలు ఇదొక హెచ్చరిక
-సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణం
-మరలా పునరావృత్తమైతే ఉపేక్షించేది లేదు
-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల మరియు పోస్ట్మెట్రిక్, ప్రీ మెట్రిక్, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం, భోజనాల విషయంలో వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఒక హెచ్చరికగా భావించి ఇకముందు ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్ హెచ్ఎం వార్డెన్లపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.సోమవారం రాత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని విధాన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్లలో పనిచేయుచున్న ప్రిన్సిపాల్, హెచ్ఎం వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు ఇస్తూ ఒకటిన్నర సంవత్సరాలుగా మన ఇన్స్టిట్యూషన్లో చదివే విద్యార్థినీ విద్యార్థుల చదువుపరంగా గాని, ఆహార విషయంలో గాని, ఆరోగ్య విషయంలో గానీ ఎటువంటి పొరపాట్లు జరగలేదని, కానీ మధ్యకాలంలో సిబ్బంది నిర్లక్ష్యం మరియు వార్డెన్ హెచ్ ఎం ల అశ్రద్ధ వలన చాలా వరకు తప్పులు జరుగుతున్నాయని ఇక ముందు ఇలా జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందని కమిషనర్ జాయిన్ అయి వారం రోజులు కూడా కాలేదని ఈ లోపల మన జిల్లాలో ఉన్న ఇన్స్టిట్యూషన్లో ఇటువంటి తప్పులు దొర్లడం చాలా క్షమించరాని విషయమని, ఎవరిని ఉపేక్షించమని ఇకముందు ఇటువంటి పరిమాణాలు ఏ ఇన్స్టిట్యూషన్లో జరిగిన ఆ సిబ్బందిపై క్రిమినల్ కేసులు పెట్టి శాఖా పరమైన కఠిన చర్యలు



తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు అందించే ఫుడ్ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా అన్నారు. ఇనిస్టేషన్లలో ఫుడ్ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, వండిన ఆహారాన్ని ముందుగా ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే సర్టిఫై చేసి పిల్లలకు పెట్టాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత అస్వస్థకు గురి అయితే సర్టిఫై చేసిన పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వంటగది మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి హెచ్ఎం, వార్డెన్, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు ఐకమత్యంగా ఉండి శ్రమదానం చేసుకోని పరిసరాలలో మొక్కలు నాటించాలని, జిసిసి నుండి సరఫరా అయ్యే బియ్యం పప్పులు అన్ని సక్రమంగా చూసుకోవాలని ఏమైనా నాసిరకంగా ఉంటే వాపస్ చేసి వెంటనే ఏటీడీవోకు తెలియజేయాలని, పిల్లల చదువుకు చూడాలని, హెచ్ఎం, వార్డెన్ సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, ఆర్సిఓ లు, ఇది ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, ఐటీడీఏ నుంచి నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లు, ఎస్ సిఆర్పిలు ఒకరానికి తప్పనిసరిగా మూడు ఇన్స్టిట్యూషన్లు సందర్శించి ఇన్స్టిట్యూషన్ యొక్క బాగోగులు పిల్లలను అడిగి తెలుసుకోవాలని, ఇకముందు ఫుడ్ పాయిజన్ మరియు పిల్లలతో మాట్లాడిన వీడియో లకు సంబంధించిన చిత్రాలు నా దృష్టికి రాకుండా 100 కొత్త మెనూ అమలు చేసి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పాఠశాలలకు ఏమైనా రిపేర్లు ఉంటే చేయిస్తామని, ఈ వారంలో గురుకులాలు, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్, హెచ్ఎం వార్డెన్లతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి తీసుకోవలసిన కార్యాచరణ పై ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏటీడీవోలు చంద్రమోహన్, అశోక్ కుమార్, రాధమ్మ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రిన్సిపాల్, హెచ్ఎం వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

- ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలి
- మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04 :




ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా రక్తదానం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. తొలుత అస్పత్రిలోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రక్తదానం అంటే ప్రాణదానమని, మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ఇతరులకు జీవంపోసే వరంగా మారుతుందన్నారు. ముఖ్యంగా ప్రమాదాల వల్ల గాయపడ్డవారు రక్తంపై ఆధారపడతారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరు సంవత్సరంలో రెండుసార్లు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. మణుగూరులో రక్త నిల్వల కేంద్రం ఏర్పాటుద్వారా అత్యవర పరిస్థితుల్లో ఉపయోగించుకోవచ్చునన్నారు. ఇప్పటివరకు రక్త అవసరాల కోసం ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం వెల్లవలసి వచ్చేదని ఇకపై అవసరంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంలు డాక్టర్ సాయి మోహన్ యాదవ్, డాక్టర్ గౌరి ప్రసాద్, డాక్టర్ సంజివరావు, అస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మల్లేపల్లికి కదిలిన అధికార యంత్రాంగం..

-వార్త ఎఫెక్ట్.. మురుగు తొలగించిన సిబ్బంది
-గ్రామంలో పర్యటించిన డీఎల్పీవో రాంబాబు
-ఎమ్మార్వో, ఎంపీడీవో, ప్రత్యేకాధికారి ఏవో
-ప్రజలంతా పారిశుధ్యం పాటించాలని సూచన
-హర్షం వ్యక్తంచేసిన గ్రామస్తులు

కూసుమంచి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :
ప్రజలంతా ఎవరికివారు పారిశుధ్యం పాటించాలని డీఎల్పీవో రాంబాబు సూచించారు. సోమవారం "మల్లేపల్లిలో పడకేసిన పారిశుధ్యం శీర్షికన వార్త దినపత్రికలో కథనం ప్రచురితం కాగా స్పందించిన అధికారులు జిల్లా అధికారి రాంబాబు, తహసీల్దార్, ఎంపీడీవో, ప్రత్యేకాధికారి ఏవో వాణి సోమవారం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో వీధులన్నీ పరిశీలించి మురుగు నీటిని తొలగించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు సహకరించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున




నివాసాలలో మురుగు నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకుని, పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిని సున్నితంగా మందలించారు. గ్రామంలో ధీమోఫాస్ మందు స్ప్రే చేయించాలన్నారు. ఆయిల్ బాల్స్ మురుగు నిల్వలలో వేయాలని సూచించారు. గ్రామంలోని ఖాళీ ప్లాట్ల యజమానులందరికీ నోటీసులు జారీ చేసి, పిచ్చి మొక్కలు తొలగించుకోవాలని, గుంతలు ఉంటే నీరు నిల్వకుండా చూడాలని సూచించాలని తెలిపారు. వ్యాధులకాలం కావున అధికారుల సూచనలు పాటిస్తూ గ్రామంలో నిత్యం అందుబాటులో ఉండాలని కోరారు. ముఖ్యంగా ఎవరిఇంటి ముందు వారు బాధ్యతగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో రాంబాబుతో పాటు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాంచంద్రావు, గ్రామ ప్రత్యేకాధికారి ఏవో రామడుగు వాణి, పంచాయతీ కార్యదర్శి అనీల్ కుమార్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.






# భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మ్రీణాల్‌శ్రేష్ట

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం సబ్ కలెక్టర్గా మ్రీణాల్ శ్రేష్ట బాధ్యతలు స్వీకరించారు. సోమవారం సబ్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించడానికి భద్రాచలం విచ్చేసిన మ్రిణాల్ శ్రేష్టను ఐటీడీఏ ప్రాంగణంలోని హౌసింగ్ గెస్ట్ హౌస్లో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు నుండి సబ్ కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్నారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న మ్రీణాల్ శ్రేష్టను దామోదర్రావు, తాసిల్దార్ ఆయనను ఘనంగా సన్మానించారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీహార్ రాష్టానికి చెందిన నేను శిక్షణ కలెక్టర్గా ఖమ్మం జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్నదని, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలోని మండలాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ సమస్యనైనా తన వంతుగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, అందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేయుచున్న సిబ్బంది తనకు సహాయ సహకారాలు అందించి, కార్యాలయానికి వచ్చే గిరిజనుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా అందరం ఐకమత్యంగా పనిచేద్దామని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిప్యూటీ తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, కార్యాలయం సిసి/వీఆర్వో రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపెన్లో భాగంగా సోమవారం దుమ్ముగూడెం మండలం పర్ణశాల పిహెచ్సి, చిన్ననల్లబల్లి సబ్ సెంటర్లో టిబి ముక్త్ భారత్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.రేణుకా రెడ్డి మాట్లాడుతూ ... క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల రూ.1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, క్షయ వ్యాధి అనుమానితుల వారి వద్ద నుండి, ఎక్స్రే లు, 51 తియ్యడం జరిగిందని, 18 తెమడ శాంపిల్స్ సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకట నర్సమ్మ, వెంకటేశ్వర్లు, రాజు, హెచ్ఏ నాగేశ్వరావు, ఏఎన్ఎం భూలక్ష్మి,ఎంఎల్హెచ్పీ భాగ్యవతి, ఆశాలు అన్నపూర్ణ,చెల్లమ్మ, కమల పాల్గొన్నారు.

# రాజకీయ నిబద్ధతే, నాకు గుర్తింపు తెచ్చింది

**-సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్**
**-మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో దండి సురేష్‌కు ఘన సన్మానం**



ఖమ్మం ఆగస్ట్ 4, ప్రభాత వార్త: గత నాలుగు దశబ్దాల పాటు రాజకీయ నిబద్ధత, అంకిత భావంతో నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడటం వల్లే తనను జిల్లా కార్యదర్శి పదవి వరించందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. తమ సామజిక వర్గానికి చెంది ఇటీవల నూతనంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దండి సురేష్ ను ఘనంగా సన్మానించేందుకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, మాజీ కార్పొరేటర్, సీనియర్ మున్నూరుకాపు సంఘం నాయకులు శీలం శెట్టి వీరభద్రం పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లకు చెందిన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. తోలుత ఖమ్మం నగరం కాల్వ ఒడ్డు జూబ్లీ క్లబ్ వద్ద నుంచి వాహనాల ర్యాలీతో ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి, నాయుడు పేట క్రాస్ రోడ్డు మీదుగా ఎదులాపురం గ్రామం లోని దండి సురేష్ స్వగృహానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు తరలి వెళ్లారు. అక్కడ సంఘం జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరావు అధ్యక్షతన సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆకుల గాంధీ, మేకల బిక్షమయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం, మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మాధురి మధు, మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, శీలం శెట్టి వీరభద్రం, మాటేటి నాగేశ్వరావు, చామాకూరి వెంకట నారాయణ లు మాట్లాడుతూ..... విద్యార్థి దశ నుంచి నేటి వరకు సుమారు నాలుగు దశబ్దాల పాటు నమ్మిన పార్టీ సిద్ధాంతం మేరకు ప్రజా పోరాటాలు నిర్వహించడం వల్లనే దండి సురేష్ కు అపార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించడం తమ సామజిక వర్గానికీ గర్వకారణం అన్నారు. మున్నూరు కాపు సంఘం ప్రజలకు ఏసమస్య ఉత్పన్నామయిన అండగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా బీసీ రిజర్వేషన్ కోటా లో ప్రభుత్వాలు తమకు తీవ్ర అన్యాయం చేశాయని తెలిపారు. తమ జనాభా ప్రకారం, రిజర్వేషన్ వాటా కూడా అంతే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సన్మాన గ్రహీత దండి సురేష్ మాట్లాడుతూ... తనకంటే ముందు ఎంతో మంది ప్రముఖులు జిల్లా కార్యదర్శి సీటు ను కైవసం చేసుకున్నారని... ఇప్పుడు ఆ సీటు తనకు దక్కడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై అదే స్ఫూర్తితో పని చేసి జిల్లా కార్యదర్శి పదవికి గౌరవం పెంచేలా కృషి చేస్తానన్నారు. తనపై అభిమానంతో, తన సామజిక వర్గానికీ చెందిన నాయకులు సత్కరించేందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్నూరుకాపు సామజిక ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సురేష్ దంపతులను శాలువా తో సత్కరించి, పూలా బొకేను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో తాళ్లూరి హన్మాంతరావు, గీతా వెంకన్న, రిటైర్డ్ డిఎస్పీ కేదాసు నర్సయ్య, మాజీ జడ్పిటిసి పసుపులేటి వెంకటి, మాదూరి పూర్ణ చందర్ రావు, ముత్యం ఉప్పల్ రావు, జంగిలి రమణ, పగడాలా మోహన్ రావు, టి యూ డబ్ల్యూజె (టి జేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, యర్ర అప్పారావు, ఆకుతోట శేఖర్, దాసరి మధు, ఆకుల సురేష్, మాటేటి రామారావు, గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**-గురుకులాలలో ఫుడ్ కమిటీ సభ్యులుగా పిల్లలను నియమించాలి**
**-హెచ్ఎం, వార్డెన్లు ఎవరైనా సెలవు పెడితే సమాచారం ఇవ్వాలి**
**-టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ అలుగు వర్షిని**



భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావించి వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికారమైన ఆహారం సమయానుకూలంగా అందేలా హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ అలుగు వర్షిని సంబంధిత హెచ్ఎం లకు సూచించారు. సోమవారం ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయం నుండి ఐటిడిఏ పీవోలు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు, డిటిడిఓలు, రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల హెచ్ఎం వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కల్లూరు లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం తిని అస్వస్థకు గురి అయినందున దానికి సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకుని ఇక ముందు ఇటువంటి పరిణామాలు జరగకుండా చూడాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో ఫుడ్ కమిటీ సభ్యులుగా పిల్లల ను నియమించాలని, నెలకు ఒకసారి ఫుడ్ కమిటీని మార్పులు చేయాలని, పిల్లలకు వడ్డించే ఆహారాన్ని సంబంధిత హెచ్ఎం వార్డెన్ మరియు ఉపాధ్యాయులు టెస్ట్ చేసి ఫుడ్ మంచిగా ఉందని సర్టిఫై చేసి 15 నిమిషాలు తర్వాత పిల్లలకు వడ్డించాలని, దానికి సంబంధించిన రిపోర్టు ఏ రోజుకి ఆ రోజు తనకు పంపించాలని అన్నారు. పిహెచ్సి డాక్టర్లు ఎస్సై తాసిల్దారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు పాఠశాల ముందు ప్రదర్శించాలని, హెచ్ఎం వార్డెన్లు ఎవరైనా సెలవు పెడితే తన దృష్టికి మరియు అడిషనల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చిన తర్వాతనే సెలవులు పెట్టాలని, ఎం హెచ్ ఎం వార్డెన్ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండాలని, సంబంధిత హెచ్ఎంలు ఇన్స్టిట్యూషన్ మొత్తానికి బాధ్యత వహించాలని ఏదైనా ఇన్స్టిట్యూషన్లో పిల్లలు గనుక అస్వస్థతకు గురి అయితే వెంటనే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, సంబంధిత ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు, డిటిడివోలకు, పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని ఈ లోపల పిల్లలను దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించాలని, గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలల్లో ఏమైనా పోస్టులు ఖాళీగా ఉంటే ఈనెల 14వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, పిల్లలకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ పరిధిలో ఉన్న ఇన్స్టిట్యూషన్ కల్లూరులో మొదటిసారి జరిగిందని, హెచ్ఎం వార్డెన్ రిపోర్టు ప్రకారము కిచిడి సరిగా ఉడకలేదని అన్నారని, పిల్లలు అస్వస్థకు గురి అయిన విషయం తెలుసుకొని కల్లూరు సబ్ కలెక్టర్ మరియు తాసిల్దార్ వెంటనే వెళ్లి పిల్లలకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించారని, పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగలేదని, ఇక ముందు గురుకులాలలో కానీ, ఆశ్రమ పాఠశాలలో కానీ వంట చేసే విషయంలో పొరపాట్లు దొరలకుండా జాగ్రత్తలు తీసుకునేలా ప్రిన్సిపాల్ హెచ్ఎం వార్డెన్ లకు ప్రత్యేక సమావేశం పెట్టి ఆదేశాలు జారీ చేస్తామని కమిషనర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్‌సిఓ గురుకులం అరుణకుమారి, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్లో చేరికలు



ప్రభాతవార్త/ఖమ్మం: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సమక్షంలో సోమవారం ఇతర పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముదిగొండ మండలం మొదటి జోన్ పరిధిలోని ఎడవల్లి గ్రామం సిపిఎం పార్టీ నుండి 25 కుటుంబాలు కాంగ్రెస్లో చేరినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వారు కాంగ్రెస్లో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ముదిగొండ మండలం మొదటి జోన్ ఇంచార్జ్ భూక్య ధర్మానాయక్ , బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు ,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొంతగాని నాగరాజు ఆధ్వర్యంలో ఎడవల్లి గ్రామం సిపిఎం పార్టీ నుండి 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు,. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి , ముదిగొండ మండల ప్రధాన కార్యదర్శి చిమ్మసత్తి ఎల్లయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాలా నరసింహారావు ,జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




# కరాటే చాంపియన్షిప్ లో వికాస్ స్కూల్ విధ్యార్థులకు గోల్డ్ మెడల్స్

**-హర్షం వ్యక్తం చేసిన స్కూల్ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య**



ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 4, ప్రభాత వార్త : వరల్ట్ పునకోషి ఫోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ వారు "ఖమ్మం" లో నిర్వహించిన సౌత ఇండియా కరాటే చాంపియన్షిప్ లో తమ విద్యార్థులు పాల్గొని బంగారు పత కాలు సాధించినట్లు స్కూల్ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య తెలిపారు. ఈ నెల 3 న జరిగిన కరాటే పోటీలిలో అండర్ 14 బాలుర, బాలికల విభాగాలలో తమ విధ్యార్థులు టి. రిషిక్ శ్రీ హాన్, ఐ. అభినయ్, గౌతమ్ విరాట్ తేజ్ విరాట్ మోక్షశ్రీ, బి. అక్షిల్ బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించడం హర్షదాయకం అన్నారు. సౌత్ ఇండియా స్థాయిలో పోటీపడి పతకాలు సాధించిన విధ్యార్థులను లావణ్య అభినందించారు . తమ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో తమ ప్రతిభ పాటవాలు కనబరుస్తూ స్కూలుకు మంచి పేరు తీసుకురావడం పట్ల ఆమె వ్యక్తం చేశారు.

# మా భూమిని మాకు ఇప్పించండి

**-విలేకరుల సమావేశంలో బాధితుడు అలవాల కృష్ణ**

ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాత వార్త : కుటుంబసభ్యులుగా ఉమ్మడిగా కొనుగోలు చేసిన భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో కొంతకాలం గడిచాక తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడుతూ.. కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల కృష్ణయ్య కుటుంబసభ్యులు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో కృష్ణయ్య భూమిని తెలియకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా అడిగినందుకు తనతో పాటు తన కూతుళ్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు పై చేసిన దాడి అంశంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారని, కానీ తనపై దాడి చేసి చేతులు విరగగొట్టిన విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపారు. తన భూమిని అక్రమగా ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై చట్ట పరంగా చేసుకోవాలని డిమాండ్ చేశారు. తన భూమిని తనకు ఇప్పించాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల గర్జన విజయవంతం చేయండి

**- మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి రవి మాదిగ**

పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 4:



దివ్యాంగుల సమస్యలపై ఆగష్టు 10న మండలంలో నిర్వహించే మందా కృష్ణ మాదిగ మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ములకపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సన్నాహాక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు ప్రస్తుతం అందించే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి,ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడిచినప్పటికీ పెన్షన్ పెంచి ఇవ్వాలేదన్నారు. దీంతో దివ్యాంగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన డబ్బులు దివ్యాంగులకు సంబంధించిన నిదులే అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఆగష్టు 10న మందకృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా సమావేశానికి వస్తున్నారని వివిధ సమస్యలతో ఎదుర్కొంటున్న ప్రజలు నేరుగా ఆయనకు తమ సమస్యలు తెలియజేయవచ్చని అయన కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈసంపల్లి కృష్ణ మాదిగ, వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ,ఉషి కలల కొండయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, సోంపల్లి తిరుపతి మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కల్తీ లక్ష్మణ్, ఎక్కండి కొండారెడ్డి, తోలెం వలావతి, పాయం కృష్ణ, వీర్రాజు, రవి మాదిగ, లాలయ్య, బొమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# వర్క్ ఇన్ స్పెక్టర్ బదిలీ

అశ్వాపురం (ప్రభాతవార్త) :



అశ్వాపురం మండలంలో ఆర్ అండ్ బి శాఖ వర్క్ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తున్నటువంటి మండల ప్రజల సుపరిచితులు స్థానిక వాస్తవ్యులు, తెల్లాకుల కృష్ణను పినపాక ఆళ్లపల్లి సెక్షన్ వర్క్ ఇన్ స్పెక్టర్ గా బదిలీ చేశారు. మణుగూరులో వర్క్ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తున్నటువంటి జిల్లా వెంకటేశ్వర్లును అశ్వాపురం సెక్షన్‌కు బదిలీ చేశారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

**- సిడిపిఓ రేవతి**

అశ్వాపురం(ప్రభాతవార్త) :




తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలిచ్చి వారికి ఆయురారోగ్యాలు పెంపొందించాలని బూర్గంపాడు ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాలువ బజార్ లో గల అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి చనుబాలను పట్టించడం ద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తి అధికంగా పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పురవీధులలో కార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ధనలక్ష్మి, ఏఎన్ఎం శాంతి, అంగన్వాడీ టీచర్లు విజయ, కమల, వాసం రమాదేవి, రంగమ్మ, సరళ, భారతి, మల్లికాంబ, అరుణ, విజయ, మంగ పాల్గొన్నారు.

# ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా చల్లా రాజేష్

అశ్వాపురం (ప్రభాతవార్త) :



అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చల్లా రాజేష్ ను మణుగూరులో జరిగినటువంటి బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటించారు. ఈ సందర్భంగా చల్లా రాజేష్ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుల కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం ప్రభుత్వానికి లేదు

**- ఇచ్చిహామీలు అమలుకు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి**

**- ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలి**

**- పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04ః



స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, ప్రజలు కర్రు కాల్చి వాత పెడుతారని భయపడుతుందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో గులాబి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో ఎన్నికలకు సిద్దంగా ఉండాలని, ఎన్నికలు రాగానే ఆగం కావద్దని ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులను నిలదీయాలన్నారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో టైం పాస్ రాజకీయాలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలు కాదు మోకాళ్ల యాత్రలు చేయాలన్నారు. ఈ నెలలో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానినన భద్రాచలంలో నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు హాజరవుతారన్నారు. ముఖ్యంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సీతారామా ప్రాజెక్టు నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే పెద్దఎత్తున నిరాహారదీక్ష చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీపీ పోశం నర్సింహారావు, కొలేటి భవానీశంకర్, కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, పొడెం నరేంద్రకుమార్, పగడాల సతీష్‌రెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, కోడి అమరేందర్, రావుల సోమయ్య, తెల్లం భాస్కర్, పాయం నర్సింహారావు, గుమ్మడి గాంధీ, రేగా కాళిక, మంజుభార్గవి తదితరులు పాల్గొన్నారు.



# దశదినకర్మలకు హాజరైన నాయకులు

అశ్వాపురం (ప్రభాతవార్త) :



మల్లెల మడుగు ఎస్టీ కాలనీ వాస్తవ్యురాలు గుంపెన ఆదెమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, పార్టీ నాయకులు కోడెం సమ్మయ్య,గుంపెన శ్రీనివాస్,మంగళగిరి రామకృష్ణా,మందా హుస్సేన్,కడారీ వేణు,కల్లూరి సుధాకర్,కడారీ రాజేష్,పాయం పురుషోత్తం,తెల్లం మహేష్ పాల్గొన్నారు.

# సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మణుగూరు ఏరియా నూతనకమిటీ నియామకం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04 ః

సింగరేణి బీసీ ఎంప్లాయిస్ మణుగూరు ఏరియా నూతనకమిటీని కేంద్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దీతి చంద్రమౌళి సోమవారం ప్రకటించారు. మణుగూరు ఏరియా నూతన అధ్యక్షులుగా సాయిల సురేష్, ఉపాధ్యక్షులుగా పుట్టా శ్రీనివాస్, సిల్వేరు గట్టయ్య, ఎండీ.హబీబ్, జంపాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఇందూరి శంకర్, ఉపప్రధాన కార్యదర్శిగా సాయిప్రకాష్‌చారి, కార్యదర్శిగా గుబ్బల నాగభూషణరావు, ఉపకార్యదర్శులుగా గుండాల ఉపేంద్ర, మాణిక్యాల పద్మావతి, ట్రెజరర్ వేల్పుల రాజేష్, సహాయ ట్రెజరర్‌గా మట్టా సత్యేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా షేక్ మహబూబ్ జానీ, ఎస్కే అబ్దుల్ గఫూర్‌లను నియమించినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు.

# మణుగూరుఓసీ విస్తరణలకు ఎంజాయ్‌మెంట్ సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04 ః

మణుగూరు మండలంలో మణుగూరుఓసీ విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహిస్తున్నారు. సోమవారం తిర్లాపురం గ్రామంలో సర్వేను మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో ఆధార్‌కేంద్రం ఏర్పాటుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04 ః



మణుగూరు మండలంలో గిరిజన పిల్లలకు ఆధార్‌లేక విద్యావకాశాలకు దూరమవుతున్నారని వెంటనే ఆధార్‌కేంద్రం ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె రవి సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ పి.మనెమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని గిరిజన గ్రామాల్లో ఉన్న చిన్నారులకు బర్త్ సర్టిఫికెట్లు లేకపోవడంతో ఆధార్ నమోదు జరగడంలేదని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## నూతన జెకె ఓసిని వెంటనే ప్రారంభించాలి

ఇల్లందుటౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:



నూతన జెకె ఓసిని కాలయాపన చేయకుండా వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇల్లందు బ్రాంచ్ కమిటీ పిలుపులో భాగంగా కార్మికులు మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ పిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జెకె 5 ఉపరితల గని బొగ్గు నిక్షేపాల కొరత వలన బొగ్గు ఉత్పత్తిని నిలిపివేయడం జరిగిందన్నారు. నూతన జెకె ఓసికి సంబంధించిన అన్ని అనుమతులు వచ్చాయని, త్వరితగతిన పనులను ప్రారంభించాలని కోరారు.



ప్రస్తుత జెకె ఓసిలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎక్కడికి బదిలీ చేయవద్దని తెలిపారు. చాలా మంది కార్మికులు పదవి విరమణకు దగ్గరలో ఉన్నారని, వారిని బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. నూతన జెకె ఓసి ఓబీ పనులను కాంట్రాక్టు పద్ధతి ద్వారా, బొగ్గు ఉత్పత్తి పనులను సింగరేణి ఉద్యోగుల ద్వారా చేపట్టాలన్నారు. ఇల్లందు ఏరియా క్లర్ లను జనరల్ అసిస్టెంట్ల రోటేషన్ విధానాన్ని నిలిపివేయాలని, ఇల్లందు ఏరియా వైద్యశాలలో మందుల కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇంచార్జ్ మేనేజర్ శివప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సహాయ కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, ఎన్. ఐలయ్య, అమ్మ ఆంజనేయులు, చావా కృష్ణ, ప్రసాద్ రెడ్డి, సర్వర్, మఖ్బుల్ షరీఫ్, ఎస్. ఐలయ్య, సత్యరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ, డిఎస్‌పిలను కలిసిన నూతన సీఐ

కొత్తగూడెం క్రైమ్ ఆగస్టు 4 ప్రభాతవార్త:

ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వహిస్తే సీఐగా పదోన్నతి పొందిన నరేష్ సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలను అందజేశారు. పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్పి, డిఎస్పిలు ప్రత్యేకంగా అభినందించారు.







## సీఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేయాలి

- పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం



కొత్తగూడెం, ఆగస్టు 4 – ప్రభాతవార్త:

సీఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, బేజ్‌బోర్డు సభ్యుడు మాధవనాయక్ అన్నారు.కార్పొరేట్ ఏరియాపరిధిలోని మెయిన్ ఆస్పత్రిలో కార్పొరేట్ ఏరియాలో పిట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి పిట్ సెక్రటరీ తాళ్లపల్లి శ్రవణ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణితో కలిసి ఆయన ప్రసంగించారు.సీఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా క్రమబద్ధీకరించి, ఆన్లైన్ పరంగా పారదర్శకంగా చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



సీఎంపీఎఫ్‌లో జరుగుతున్న అవకతవకాలపై పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం బి.ఎం.ఎస్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.అలాగే, బి ఎం ఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో దివాన్ హౌసింగ్ లిమిటెడ్ కంపెనీలో పెట్టిన రూ.1300 కోట్ల పెట్టుబడి, ఆ సంస్థ దివాళా ప్రకటించడంతో రూ.727.56 కోట్లు బాకీగా మిగిలిపోయినట్లు తెలిపారు. కానీ ఈ మొత్తాన్ని సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు మాఫీ చేయడం చట్టవిరుద్ధమని, దీనిపై సీబీఐ ద్వారా విచారణ జరిపించి, బాకీ మొత్తం వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ హైకోర్టులో కేసు వేయడంతో పాటు బలమైన పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.అదేక్రమంలో బొగ్గుగనుల్లో పనిచేసిన కార్మికులకు ఈపీఎఫ్ తరహాలో రూ.15,000 పెన్షన్ పథకంలో 1.16 కేంద్ర సహకారాన్ని వెంటనే జమ చేయాలని, తద్వారా పెన్షన్ శాశ్వతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పదవీ విరమణ చేసిన సింగరేణి ఉద్యోగులకు కొత్త వేజ్ బోర్డు ప్రకారం పెరిగిన పెన్షన్ను తక్షణమే జమ చేయాలని, పెన్షన్ వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా ఆన్లైన్ ఆధారితంగా అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ జి. వెంకటరెడ్డి, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవి కృష్ణారెడ్డి, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఆర్జీ2 ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి కుమారస్వామి, ఆర్జీవన్ ఏరియా సెక్రటరీ సాయివేణి సతీష్, కార్పొరేట్ సెక్రటరీ ఉట్ల గణేష్, అజ్మీర వెంకటేశ్వర్లు, మోహనలాల్, పుష్ప కుమారి, లక్ష్మణ్, అరవింద్, చంద్రశేఖర్, చందు కృపాచలం తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## చల్లసముద్రం పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకై పీవో డబ్ల్యూ, పివైఎల్ డిమాండ్

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త :




మండలం పరిధిలోని చల్లసముద్రం పంచాయతీ కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనీ కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పివైయల్ కొత్తగూడెం డివిజన్ నాయకుడు బి.అనిల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పివైయల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మోతిలాల్, ప్రగతిశీల మహిళా సంఘం,జిల్లా కార్యదర్శి కల్తి సుభద్ర లు మాట్లాడుతూ ఉమ్మడి చల్లసముద్రం పంచాయితీ పరిధిలో సుమారు 15 వేల జనాభా ఉన్నదని, ప్రస్తుతం ఐదు పంచాయతీలకు ప్రధాన కేంద్రంగా ఉన్నదని, ఇక్కడ నివసించే ప్రజలు ఎక్కువగా ఆదివాసీ గిరిజన ఆర్థికంగా వెనకబడిన వారని, ప్రజలు రోగాలబారిన పడితే వైద్య సేవల కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళుతున్నారని, వేల కి వేలు ఖర్చులు చేస్తు అప్పులపాలవుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే మహబాద్ జిల్లా కేంద్రానికి గాని, ఇల్లందు మండల కేంద్రానికి గాని వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మారుమూల పల్లెలనుండి రవాణా సౌకర్యం లేకపోవడంతో అనారోగ్యం పాలైనప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల చల్ల సముద్రం పంచాయతీ కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనీ, ఆదివాసి,గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు చోరవ చూపాలని కొరారు. ఈ ప్రాంత ప్రజల కోసం పీహెచ్సీ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం, వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే దశల వారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్థామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ ఐలు నారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రావూరి ఉపేందర్, నాయకురాలు ఐలు కంట్లమ్మ,న్యూడెమోక్రసీ చల్ల సముద్రం ఏరియా కార్యదర్శి నరాటి వెంకన్న, ఐలు శ్రీను,గంగారపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడు రాజేష్‌కి బ్యాటరీ సైకిల్ అందిస్తున్న ముజాహిద్

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త :



మండలం పరిధిలోని 21 ఫీట్ ఏరియాకి చెందిన గాదె జ్యోతి తన వద్ద ఉన్నటువంటి బ్యాటరీ సైకిల్ ఉపయోగించుకోకపోవడంతో దాన్ని మరో వికలాంగుడికి ఒక ఉపయోగపడాలన్న ఉద్దేశంతో వికలాంగ సంఘ అధ్యక్షుడు ముజాహిద్ అలియాస్ సాజన్ కి తెలియజేయగా దానికి కొన్ని మరమ్మతులు చేయించిన ఆయన రాజేష్ అనే వికలాంగుడికి అందించారు. నీ అవయవాలు సక్రమంగా ఉండి మన ఇంట్లో ఉండాల్సిన వస్తువుల కంటే అదనంగా ఉన్నప్పటికీ వాటిని మరొకరికి ఇచ్చేందుకు మనసు ఒప్పని వ్యక్తులు ఉన్న ఈ సమాజంలో వికలాంగురాలైన గాదె జ్యోతి తన వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ని తాను వినియోగించుకోక పోవడంతో నిరుపయోగంగా ఎందుకు ఉండాలన్న సదుద్దేశం మంచి మనసుతో మరొకరికి ఉపయోగపడాలని అందించడం పట్ల వికలాంగ సంఘం తోపాటు పలువురు ఆమెను ప్రశంసించారు.

# కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర

- ఒక్కరోజే రూ.665.81కోట్ల పనులకు శంకుస్థాపన
- ప్రారంభోత్సావాలు ఆదర్శ నియోజకవర్గాల నిలిపేందుకు అనునిత్యం తపిస్తున్నా
- రహదారులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించను
- అభివృద్ధి పనుల నాణ్యతాలోపం, జాప్యాన్ని సహించబోను
- పనులు త్వరితగతిన పూర్తిచేయించే బాధ్యత అధికారులకే
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఆగస్టు 4 – ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం



ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నానని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిపి అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము,జనార్దన్ రెడ్డి, పెద్దబాబు, లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నగేష్, రమేష్, తూముల శ్రీనివాస్, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో సమీక్ష

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో సోమవారం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. జయలక్ష్మీ పర్యవేక్షక సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి బాధ్యత తీసుకోవడం ప్రాముఖ్యతను వివరించారు. సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆమె హైలైట్ చేశారు. సిబ్బందిని అట్టడుగు స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అదనంగా, పోషక, ఆరోగ్య ప్రయోజనాల కోసం మునగ (మునగకాయ) మొక్కల ప్రోత్సాహాన్ని ఆమె ప్రోత్సహించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పుల్లా రెడ్డి, డాక్టర్ తేజశ్రీ, ఎండీ



ఫైజ్ మోహినుద్దీన్, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## హైస్కూల్ స్థలంలో నిర్మించిన కిరాయిని హైస్కూల్‌కి ఇవ్వాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 – ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్‌రోడ్డు హైస్కూల్ స్థలంలో నిర్మించిన షాపుల కిరాయిని హైస్కూల్‌కు ఇవ్వాలని, నాటి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జే.గణేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం హరితహారం పేరుతో ప్రభుత్వ పాఠశాల స్థలాలలో మొక్కలు నాటగా, ఇల్లందు పట్టణ నడి ఒడ్డున ఉన్న ఎంతో చరిత్ర కల్గిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలాన్ని పట్టణ అభివృద్ధి పేరుతో పాఠశాల స్థలంలో షాపులను నిర్మించారు. షాపుల నిర్మాణ ప్రారంభ దశలో విద్యార్థులు,



విద్యార్థి సంఘాలు పాఠశాల స్థలం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, పాఠశాల స్థలంలో విద్యాశాఖ కాకుండా ఇతర ఏ శాఖలు కూడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టారాదు అని పాఠశాల స్థలాన్ని పాఠశాల కోసమే వినియోగించుకోవాలని వినతులు, ఆందోళనలు చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.విజయ్ డి.అరుణ్ జె.చంటి తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ ఎస్ఐగా ప్రవీణ్

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 4 ప్రభాతవార్త:

కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా ప్రవీణ్ నియమితులయ్యారు. ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ కు సి ఐ గా పదోన్నతి రావడంతో ఆయన స్థానంలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ ను ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీపై నియమించారు. ఆయన ఇదివరకు చుంచుపల్లి , లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ ఎస్సై గా పనిచేశారు. ఈ సందర్భంగా సిఐ నరేష్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిఐ నరేష్ కి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

# అశ్వారావుపేట వార్త

## బిసి బిల్లు ఆమోద ధర్నాకి బయలుదేరిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:



ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేటి నుండి జరగనున్న బీసీ కులగణన బిల్లు ఆమోదం కోసం చేపట్టే ధర్నాకి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం కాంగ్రెస్ శ్రేణులతో బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆయన ఆరోపించారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 5, 6, 7 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు రాహుల్ గాంధీ అండగా ఉంటారని వారి హక్కుల కోసం పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. 9వ షెడ్యూల్‌లో బీసీ బిల్లును చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని కానీ కేంద్రం సహకరించకపోవడం వల్ల అవి పూర్తిగా ఆచరణలోకి రావడం లేదన్నారు. బీసీల ఆశయాలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇందుకోసం అన్ని విధాలా పోరాడుతోందన్నారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగే ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీసీల ప్రయోజనాలను కాపాడుతుందని వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి

దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:

ఈనెల 9న తేదీన నియోజకవర్గంలో జరిగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ తెలంగాణ స్టేట్ సెక్రెటరీ కొలికపోగు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేటలో 9వ తేదీ శనివారం సాయంత్రం 4గంటలకు జరిగే మంద కృష్ణ పర్యటనకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని అట్టి కార్యక్రమం కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం వారు ఇచ్చిన హామీ ఏది అయితే ఉందో, వికలాంగులకు పింఛను రూ.6వేలు ఇస్తామని, వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. ఎబిసిడి సాధిస్తాం అనే నినాదంతో మొదలు పెట్టీ ఈ రోజు ఎబిసిడి వర్గీ కరణ సాధించిన ఘనత మన మంద కృష్ణ మాదిగకు దక్కిందని, అట్టి మహానుబావుడు మన జాతిలో ఉండటం మనకు గర్వ కారణం అని అన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని మంద కృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.





# సిపిఐ(ఎం) సర్వేకు స్పందన వైరాలో వీధి లైట్లు ఏర్పాటు.!




వైరా ఆగస్టు 4 ప్రభాతవార్త:

సిపిఐ(ఎం) పార్టీ వైరా శాఖ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు హనుమాన్ బజార్ లోని స్థానిక సమస్యలపై సర్వే చేస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. గత వారం రోజులుగా శాఖా సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ స్థానిక సమస్యలపై సంతకాలు ప్రజల సేకరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వీధి లైట్లు రావట్లేదని సర్వే బృందానికి తెలియజేశారు. సిపిఐ(ఎం) పట్టణ నాయకురాలు గుడిమెట్ల రజిత సమస్యను వైరా మున్సిపాలిటీ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన వైరా మున్సీపాలిటి కమీషనర్ చింత వేణు సోమవారం వీధి లైట్లు వేయించారు. స్పందించి సమస్యను పరిష్కరించిన మున్సిపాలిటీ కమీషనర్ చింత వేణు, వార్డు ఇంచార్జీ మందా వెంకన్న, మున్సపాల్టీ ఎలక్ట్రీషియన్ అయిలూరి మధుకు స్థానికులు క్రుతగ్జతలలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఒర్సు సీతారాములు, సభ్యులు వల్లెపు కొండలు, బత్తుల ప్రమీల, దెవళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వారాహి కార్గో సెంటర్‌ను ప్రారంభించిన డిఎం శంకర్రావు



వైరా ఆగస్టు 4 ప్రభాతవార్త:

వైరాలో ఆంధ్ర బ్యాంకు ఎదురుగా గ్రంధి ప్రవీణ్ నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి కార్గో సెంటర్ ను సోమవారం డిపో మేనేజర్ శంకర్రావు ,వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ ,కార్గో అధికారులు వర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మధిర డిపో మేనేజర్ శంకర్రావు మాట్లాడుతూ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఈ సేవలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ రైతుబంధు కన్వీనర్ మెట్టపల్లి నాగి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, బోల్ల గంగారావు, టెలికం అడ్వైజర్ నెంబర్ మచ్చ రామారావు, అనుమోలు శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు, పెనుగొండ ఉపేందర్, మహిలవరపు శ్రీను, తాటికోండ రాము, బండారి క్రిష్ణారావు, జనార్ధన్, కోణతం రామరావు, ప్రసాద్, సత్యం, జనార్ధన్ పాల్గొన్నారు.

# ముర్రు పాలు బిడ్డకు అమృతం

తల్లాడ, ఆగస్టు 04, పభాతవార్త :



ముర్రు పాలు బిడ్డకు అమృతం అని ఐసిడిఎస్ సర్కిల్ సూపర్‌వైజర్ కె. సత్యావతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. సత్యావతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు త్రాగించితే కలిగే ప్రయోజనాల గురించి, ముర్రుపాలు అమృతంతో సమానం అని, వ్యాధి నిరోధక శక్తి పెంచుతుందని, తల్లిపాలు బిడ్డకు పుష్టికరమైన ఆహారం, బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రమేష్, అంగన్‌వాడీ టీచర్ కె. ప్రమీల, ఆయా జే. రాహేలు, ఆశా కార్యకర్త కె. సునీత, తల్లులు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడి కుటుంబాన్ని ఆదుకున్న సహచరులు



తల్లాడ, ఆగస్టు 04, పభాతవార్త :

తన మిత్రుడు అనారోగ్యానికి గురికాగా చిన్ననాటి స్నేహితులంతా కలిసి కుటుంబానికి తమ వంతు చేయూతగా రూ. 51,500/-లు కుటుంబానికి అందజేశారు. మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 1991-92 కు చెందిన పూర్వ విద్యార్థి గుమ్మా కేశవరావు గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తూ మృతిచెందగా చిట్టెం నరసింహారావు, వుల్లి ప్రభాకరరావు, రెట్టపల్లి మరియన్నలు తమ సహచరులతో కేశవరావు ఆదుకోవాలని కోరగా మిత్రులందరూ హితోదికంగా ఆర్థిక సహాయం చేయగా సోమవారం దశదిన కర్మ కావడంతో రూ.51500లను కేశవరావు కుటుంబానికి సోమవారం అందజేసి, స్నేహితుల దినోత్సవం రోజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచికంటి శ్రీనివాసరావు, దిరిశాల బాబూరావు, కంబాల హనుమంతరావు, దీవెల శ్రీను, వై. ప్రసాద్, యలగందుల సురేష్, కొత్తపల్లి దానయ్య, ఇంజం నాగమణి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయి పరామర్శలు

తల్లాడ, ఆగస్టు 04, పభాతవార్త:



సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సుడిగాలి పర్యటన చేసి పలువురిని పరామర్శించారు. రామచంద్రాపురంలో ఇటీవల జ్వరంతో మృతిచెందిన కె. శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమార్తెను, కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అన్నారుగూడెంలో మారెళ్ళ మల్లిఖార్జునరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఇంటికి రాగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసకున్నారు. అలాగే రమణ, రాఘవయ్య, శెట్టి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటాలకు నివాళులర్పించారు. తల్లాడలో ఇటీవల షెటిల్ ఆడుతూ గుండెపోటుతో మృతిచెందిన గుండ్ల రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా కుమారి, మారెళ్ళ మమత, నాయకులు దీవెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్, ఎల్లంకి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్లు ప్రజలు ప్రభుత్వానికి సమన్వ యకర్తలుగా వ్యవహరించాలి

## - నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్, బానోత్ వెంకన్న

కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:





ప్రజలకు ప్రభుత్వానికి సమన్వయ కర్తలుగా రేషన్ డీలర్లు చిత్తశుద్ధితో వ్యవహరిం చాలని కామేపల్లి మాజీ జెడ్పి టిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డీలర్లకు పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బానోత్ నరసింహా నా యక్ అధ్యక్షతన రేషన్ డీలర్ల సమావేశం సోమవారం జరి గింది. జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, వర్కింగ్ ప్రెసిడెం ట్ దొండ దుర్గయ్య సమక్షంలో కామేపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీ వంగా జరిగింది. గౌరవ అధ్యక్షు లుగా భూక్యా శంకర్, అధ్యక్షు లుగా భూక్యా కుమార్, ప్రధాన కార్యదర్శిగా కిన్నెర రవి ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ డీలర్ల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వచ్చే అంతంత మాత్రం కమిషన్లతో ప్రజలకు ఇచ్చే పంపిణీ కష్టంగా ఉండే దని, కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని, దానికి తోడు గత 10సంవత్సరముల నుండి ఇవ్వని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇప్పుడు దాదాపు 10 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యా యని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవినీతి వలన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కొరకు, పేదల ఆర్థిక స్థితి మెరుగు పడటానికి ఇలాంటి సాహసమైన నిర్ణయం తీసుకుందని, ఈ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి, నేడురేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసిందని తెలిపారు. ఇక పోతే రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి ఒక ఆత్మ గౌరవం లాంటిదని, దీనివలన ఆ కుటుంబానికి ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెం ట్, ఇందిరమ్మ ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ లాంటి బహుళ ప్రయోజనాలు అందే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ల హామీలను ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మూడు వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోతు నరసింహ నాయక్, కమిటీ సభ్యులుగా అజ్మీర ద్రౌపది, అజ్మీర రవీందర్ గా ఎన్నుకున్నారు. తదనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీని వారు సత్కరించారు.

# యోగా టీచర్‌కు ఆర్థిక సహాయం

తల్లాడ, ఆగస్టు 04, పభాతవార్త

ఇటీవల యోగా టీచర్ కందుల శ్రీదేవి జ్వరంతో మృతిచెందగా ఆమె కుటుంబానికి యోగా అసోసియేషన్ నాయకులు రూ. 1,88,000/-లు తల్లాడ ఎస్ఎస్ఐ సభ్యులు రూ. 10 వేలు శ్రీదేవి కుమార్తె పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న యోగా సభ్యులు శ్రీదేవి కుటుంబాన్ని ఆదుకోవడానికి చేసిన కృషి ఫలించింది. ఈ సందర్భంగా శ్రీదేవి చిత్రపటానికి నివాళులర్పించి, కుమార్తె, తల్లి, భర్తను పరామర్శించారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి: ఎమ్మెల్యే



*సత్తుపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త :*

రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయం ముందు, ఫుట్ పాత్ రోడ్డు ఖాళీ ప్రదేశాల్లో ఎమ్మెల్యే దంపతులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం మే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మున్సిపల్ ఏఈ సురేష్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగొల్ల నరసింహారావు గాదే చెన్నారావు, పింగళి శామ్యూల్, కమలపాషా మానుకోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో సెక్యూరిటీ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించిన జిఎం...



*సత్తుపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త :*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో సెక్యూరిటీ కమాండ్ కంట్రోల్ రూమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు సోమవారం ప్రారంభించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సింగరేణి గనుల లోకల్లా సత్తుపల్లి సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో సిరులు కురిపిస్తున్న ఈ ప్రాంతంలో ఎంతో విలువైన సామాగ్రి ఉన్న దీనికి రక్షణగా ఉండేందుకు ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ కమాండ్ కంట్రోల్ రూమ్ను జిఎం ప్రారంభించడం జరిగింది. ఎంతో విలువైనటువంటి యంత్ర సామాగ్రి, డీజిల్ ట్యాంకర్లు బొగ్గు నిలువలకు రక్షణ, వంటి కీలక అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అనుసంధానం చేస్తూ ఈ నిఘా వ్యవస్థను సింగరేణి సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జిఎం సాలెం రాజును సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ, జే వి ఆర్, కిష్టారం, ఓసి ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎంవి నరసింహారావు, పి ఈ, డి శ్రీనివాసరావు, సివిల్ ఎస్ ఈ రవికుమార్, సిహెచ్ పి డి జి ఎం సోమశేఖర్, ఎస్ ఓ ఎం రాజేశ్వరరావు, వెల్ఫేర్ అధికారి దేవదాసు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఫిట్ సెక్రటరీ రామారావు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ నరసింహారావు, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ బందుల విజయేందర్ జమీదార్ మల్లేష్, యాక్టింగ్ జమేదార్ కే.వెంకటేష్, సీనియర్ సెక్యూరిటీ జోసెఫ్, కనకయ్య, షద్రక్ బాబు, కే.ఎస్.వి.వి సత్యనారాయణ, ప్రైవేట్ సెక్యూరిటీ పాల్గొన్నారు.

# పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి...

## -సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*

కార్పొరేషన్ పట్టణ పరిధిలోని అన్ని డివిజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి పారిశుధ్యాన్నే మెరుగుపరచాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సోమవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో పలు సమస్యలపై వినతిపత్రం అందించిన సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ... ప్రజలు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యం మెరుగుపరిచి అన్ని డివిజన్లో దోమమందును, దోమల పొగను పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. అలాగే వీధి దీపాలు సమస్య ఉన్నదని తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని డివిజన్లో కుక్కలు, కోతుల సమస్య చెప్పలేని స్థితిలో ఉన్నాయని ఈ సమస్యపై వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని వివరించారు. వినతిపత్రం అందించిన వారిలో కొత్తగూడెం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు మునిగడప వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, వన్ టౌన్ సహాయ కార దర్శి కోలాపూర్ ధర్మరాజు ,3 టౌన్ సిపిఐ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ ,సహాయ కార్యదర్శులు సత్యనారాయణ చారి, బోయిన విజయ్ కుమార్, నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండలం పోడు సాగుదారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి




*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగులపల్లి ప్రాంతంలో సర్వేనెంబర్ 454లో ఉన్న భూదాన భూమిలో సెంటు భూమిలేని ఆ ప్రాంత ఆదివాసి గిరిజనులు సాగు చేసేందుకు పూనుకున్నారు. ఈ భూముల పై చట్ట ప్రకారం భూదాన బోర్డు కి మాత్రమే పూర్తి అధికారాలు ఉన్నాయి.ఈ భూమిపై ఫారెస్టు శాఖకు ఎలాంటి అధికారం లేదనీ అట్టి భూముల సాగుకు వెళ్ళిన రైతులపై పోడు సాగుదారులపై పేద ప్రజలపై ఆదివాసులపై నీడముఖ నాయకత్వం పై అక్రమ కేసులు పెట్టడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఖండించారు. అట్ట రిపోర్టు జిల్లా ఫారెస్ట్ అధికారి డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. తమకు సంబంధంలేని సర్వే నంబర్ 484లో భూదాన భూమికి పరిసర ప్రాంత ప్రజలు సాగు చేసేందుకు వెళ్లి తుప్పలను నరికి వేశారు.40 ఎకరాల పరిధిలో భూదాన భూమిని సాగుకు సిద్ధం చేసిన ఆదివాసి గిరిజన ప్రజలపై దమ్మపేట అటవీ శాఖ అధికారులు మూడు రోజులు గా గ్రామాల మీద పడి అక్రమంగా అరెస్టు చేయడం జరుగుతున్నదని, గత నెల 30వ తేదీన ఇద్దరు ఆదివాసిలను వారి ద్విచక్ర వాహనంను తీసుకెళ్లారు. ఈ నెల 2వ తేదీన తెల్లవారు జామున బుగ్గపాడులో తనఇంట్లో నిద్రిస్తున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రాంతీయ నాయకుడు పామర్తి లక్ష్మయ్యను తీసుకెళ్లారు. ఇంకా అరెస్టులు చేయాలని రాత్రి, పగలు తేడా లేకుండా గ్రామాలు,అడవినిలో దాడులు చేస్తున్నారు. ఆదివాసీలపై అటవీ శాఖ సిబ్బంది అమాన వీయంగా ప్రవర్తించి ఆదివాసీల గుడిసెలను కూలగొట్టారు. వంట సామాలను ధ్వంసం చేశారు.కొన్ని సామాన్లను అటవీ అధికారులు ఎత్తుకెళ్లడం జరిగింది. తమరు పై విషయాలను పరిశీలించి నాగుపల్లి భూదాన భూమిపై ఫారెస్ట్ అధికారుల అనుచిత జోక్యాన్ని అరికట్టాలని అక్రమంగా అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజనులకు రక్షణ కల్పించాలని నాగుపల్లి భూదాన భూమిని ఆదివాసి గిరిజన పేదలకు పంచాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కె ఉమర్, నాయకులు బర్ల రామకృష్ణ, రాజేష్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# తల్లి పాలు వారోత్సవాల్లో పాల్గొన్న. ఎమ్మెల్యే..

*సత్తుపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వారం రోజులు పాటు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంబేద్కర్ నగర్ వెంగళరావు నగర్ కాలనీలో, సర్కిల్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు హాజరై తల్లిపాల విశిష్టతల గురించి తల్లులకు వివరించారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల గురించి సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు, హాజరై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

# సింగరేణి ఉద్యోగుల కాలనీలోఇండోర్ స్టేడియం...

## - శంకుస్థాపన చేసిన సింగరేణి జిఎం...

*సత్తుపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి ఉద్యోగులు నివసించే పీవీ నరసింహారావు సెంట్నరీ కాలనీలో ఇండోర్ స్టేడియం కు కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు సోమవారం భూమి పూజ చేశారు. రూ 70 లక్షల సింగరేణి నిధులతో నిర్మించే ఇండోర్ స్టేడియం ను ఈ కాలనీలో నివసించే ఉద్యోగస్తులు వారు కుటుంబాల వారు పిల్లలు అహ్లాదకరమైన వాతావరణంలో వినియోగించుకోవచ్చని జిఎం సాలెం రాజు అన్నారు. సింగరేణి ఉద్యోగులుబొగ్గు ఉత్పత్తిలో శక్తివంచ లేకుండా పనిచేస్తూ సంస్థకు ఆదాయాలు తీసుకొస్తున్న ఉద్యోగులకు ఈ ఇండోర్ స్టేడియం లో షటిల్ ఆటలతో ఆరోగ్యఅంతగా ఉండేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ ఏడాది సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో కూడిన ఉత్పత్తిని చేసే అధికమించాలని, రక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిఎం సాలెం రాజు కోరారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ఓసి కిష్టారం ఓసి ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఎం వి నరసింహారావు, సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ, సివిల్ ఎస్ ఈ రవికుమార్, ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, సిహెచ్ పి, డి జిఎం సోమశేఖర్, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు రజాక్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ధారా భీమయ్య, వెల్ఫేర్ అధికారి సందీప్ అధికారులు అనధికారులు హాజరయ్యారు.

# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, హౌసింగ్ పీడీ రవీందర్‌నాథ్**

కొత్తగూడెం, ఆగస్టు 4 – ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, హౌసింగ్ పీడీ రవీందర్‌నాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**... ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు కొన్ని...**

– రామవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చిట్టి రామవరం తండా, 19వ డివిజన్లో నివసిస్తున్న గిరిజన లంబాడి పోడు రైతులు కొంతమంది సర్వే నెంబర్ 20 లో గల ఆర్వో ఎఫ్ ఆర్ అటవీ శాఖ పోడు భూములను గత 40 సంవత్సరాలుగా మా పూర్వీకుల నుండి పోడు నరికి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, గతంలో మొత్తం 340 మంది పోడు రైతులు పట్టాల కొరకు దరఖాస్తు చేయగా, అందులో 97 మంది రైతులకు మాత్రమే పట్టాలు మంజూరు అయ్యాయని, కావున మిగిలిన వారికి పట్టాలు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం భద్రాచలం ఐటీడీఏ పీవో కు ఎండార్స్ చేశారు.

– చండ్రుగొండ మండలం వెంకట్యా తండా పంచాయతీ పరిధిలోని కరకలబోడు తండా లో నివసిస్తున్న పోడు వ్యవసాయం చేస్తున్న రైతు ధారావత్ లక్ష్మీ తాము ప్రభుత్వ అనుమతితో బోరు వేసుకున్నామని, అట్టి బోరుకు విద్యుత్ కనెక్షన్ కొరకు 200 మీటర్లు ఉన్న ట్రాన్స్ఫారం నుండి తీసుకున్నటకు అనుమతించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.

– పాల్వంచ మండలం జయమ్మ కాలనీలో నివాసం ఉంటున్న పెనుగొండ రాజేశ్వరి, వీర కుమార్ భార్యాభర్తలు. వివిధ కారణాల చేత విడిపోవడం జరిగిందని, రామానుజవరం గ్రామంలో సర్వేనెంబర్ 853 లో సుమారు 0.20 కుంటల భూమిని తనకు రాసి ఇవ్వడం జరిగిందని అట్టి



భూమి మణుగూరు సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా భూసేకరణకు గురి అవుతున్నందువలన, తనకు రాసిచ్చిన భూమి నష్టపరిహారం తనకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపరిటెండెంట్ కు ఎండార్స్ చేశారు.

– ఇల్లందు రెండవ నెంబర్ బస్తి లో నివాసం ఉంటున్న సిలువేరు చంద్రావతి తాను ఒంటరి మహిళలను అని తనకు వితంతు పింఛన్ మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు పంపనైనది.

– చర్ల మండలం, చర్ల గ్రామంలో నివాసం ఉంటున్న భోగాల శివ తన తాతగారైన కొండమల్ల నరసింహారావు వాజేడు తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తూ చనిపోయారని, తన తాత ఉద్యోగం తమ కుటుంబానికి ఏ విధమైన సంబంధం లేనటువంటి వ్యక్తి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారని, కావున పూర్తి విచారణ జరిపి న్యాయం చేకూర్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్ పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా, డిఏపి వాడకంతో ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ

**- మోతాదుకు మించి యూరియాను వాడొద్దు**

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :





కామేపల్లి మండల పరిధిలోని గరిడేపల్లి, కొమ్మినే పల్లి గ్రామాలలో రైతులకు పత్తి పంటపై నానో యూరియా, నా నో డిఏపి వినియోగాల పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సారధ్యంలో సోమవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధనకు అవి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యూరియా మోతా దుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసిన ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుంది మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుందని వివరించారు. నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానో యూరియా, నానో డిఏపి విధానంలో పత్ర రంధ్రాల ద్వారా భాస్వరం ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా ఎరువుల ఎరువుల వినియోగ సామర్థం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతుంది ముఖ్యంగా రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారు లు బి.భాస్కర్, జి.ఉష ,రైతులు బానోత్ మహేష్, బోడ రాజేష్, గుగులోతు గోపి, భూక్యా రాంజీ, జరుపుల హర్సింగ్, భూక్యా ధర్మ, భట్టు నాను, లావుడ్య పద్మ, లకవత్ కాంతి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో తల్లిపాల వారోత్సవాలు

**- తల్లిపాల ప్రాధాన్యతను చాటుతూ గృహ సందర్శనలు**

**- తల్లిపాలు ముద్దు... పోత పాలు వద్దు...**

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మీ**

కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ ఆధ్వర్యం లో కామేపల్లి 2 అంగన్వాడి కేంద్రంలో సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 నెలల గర్భిణీ, బాలింతల గృహాలను కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి సందర్శించారు .తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ముర్రు పాల వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఆరు నెలలు తల్లి



పాలు, 6 నెలలు నిండిన తరువాత అనుబంధ పోషకాహారం, 24 నెలలు నిండే వరకు తల్లిపాలు తప్పని సరిగా ఇవ్వాలని కోరారు. అమ్మ పాలే బిడ్డకు అమృతం అన్నారు. తల్లి పాలు ముద్దు.. పోత పాలు వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శీలపాక సత్యవతి, డి.వసంత, పాల్గొన్నారు.




# గ్రామాల వికాసం బిజెపి పార్టీతోనే సాధ్యం

**- రాష్ట్రంలో పేదల బతుకుల్లో మార్పు రాలేదు మారలేదు**

**- బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు వెల్లడి**

నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల బతుకులలో ఏ మాత్రం మార్పు తీసుకు రాలేదని, వారి బతుకులలో మార్పు రాలేదని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు వెల్లడించారు. గ్రామాల వికాసం బిజెపి పార్టీ తోనే సాధ్యమని ఆయన చెప్పారు. మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసిందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ (ఇంటింటికి బిజెపి ప్రతి పోలింగ్ బూత్ కి అధ్యక్షులు) కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ పథకాలను ఆయన ప్రచార నిర్వహించారు. బిజెపి ప్రభుత్వ పథకాల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం, నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబాల పాలన చేస్తున్నాయని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాల రాసిన కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వం మాటలు నీటి మూటల్లా ఉన్నాయని ఆయన అన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడమే కాక జాబ్ నోటిఫికేషన్ లు లేక యువత అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. గ్రామీణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థలను బిఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. రూ. 4వేల 948 కోట్లతో 12వేల 8వందల కిలోమీటర్ ల మేర రోడ్లు, 383 వంతెనలు నిర్మించి ప్రగతిని చేరువచేసి, రూ.17.3 లక్షలకు పైగా వీధి దీపాలతో గ్రామాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం బిజెపి అని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, మండల బిజెపి నాయకులు బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, కొండ హర్షవర్ధన్, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, గేల్లా చక్రపాణి, గుండెపొగు క్రాంతి, మన్నె రాధకృష్ణ, మహిళా నాయకురాలు కందరబోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఆగస్టు 11న జిల్లాలో 19 సంవత్సరాల వయస్సులోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలి**

**ఆగస్టు 11న మిస్ అయ్యే పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు వేయాలి**

**నులిపురుగుల నివారణకు మందుల పంపిణీపై జిల్లా కలెక్టర్ సమీక్ష**




**ఖమ్మం, ఆగస్టు 04, ప్రభాతవార్త**

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు.విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, పాఠశాలల్లోనే టీచర్ల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షి ంచాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భంగా మందులు వేయాలని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు, 1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఈఆఫీస్ ద్వారా ఫైల్ మూమెంట్ జరగాలి**

**జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు నోట్స్ క్లుప్తంగా అందించాలి**

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరణ అనంతరం అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 04, ప్రభాతవార్త**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డి.రమేష్, టి. వెంకటేశ్వర్లు కొణిజర్ల మండలంతో పాటు వివిధ మండల గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి పశువుల షెడ్లకు బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలోని ప్రజలకు పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండటం లేదని, తమ గ్రామంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.వైరా మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన రజియాబీ తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కొణిజర్లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజెర్ల గ్రామానికి చెందిన సుంకర నరసింహారావు సర్వే నెంబర్ 271 లో అనుమతి లేకుండా వెంచర్ వేశారని, ఆ వెంచర్ వేయక ముందు అక్కడ నాగార్జున సాగర్ ప్రాజెక్టు మైనర్ పంట కాలువ ఉందని, అట్టి కాల్వను ఆక్రమించి వేసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజర్లకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం గోవిందా పురం గ్రామానికి చెందిన చల్లా వెంకట రమణ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పి.డీ. హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన ఎం.మనోజ్ కుమార్ తను బి ఫార్మసీ పూర్తి చేసుకున్నానని, ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఔట్ సోర్సి ంగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధి కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మంత్రుల పర్యటనకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. 48 గంటలలో పరిష్కరించి తిరిగి పంపనున్నట్లు, తన దగ్గర ఫైల్స్ పెండింగ్ ఉండవని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో తప్ప సాధారణ ఫైల్స్ మొత్తం ఈఆఫీస్ లో ఉండాలని అన్నారు. ప్రతి బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఏదైనా ఫైల్స్ పై డిస్కషన్ ఉంటే వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రతి సమావేశానికి సంబంధించి మినట్స్ కాపీలను 24 గంటల్లో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు అందించే నోట్స్ బ్రీఫ్ గా ఉండాలని, అనవసరమైన సమాచారం ఇవ్వవద్దని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నిబద్ధతే.. నాకు గుర్తింపు తెచ్చింది

**సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో దండి సురేష్ కు ఘన సన్మానం**

**సంఘం ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీ**

**ఏదులాపురం, ప్రభాతవార్త, ఆగష్టు 4**



గత నాలుగు దశబ్దాల పాటురాజకీయ నిబద్ధత, అంకిత భావంతో నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడటం వల్లే తనను జిల్లా కార్యదర్శి పదవి వరించందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. తమ సామజిక వర్గానికీ చెంది ఇటీవల నూతనంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దండి సురేష్ ను ఘనంగా సన్మానించేందుకు గానుమున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,మాజీ కార్పొరేటర్, సీనియర్ మున్నూరుకాపు సంఘం నాయకులుశీలం శెట్టి వీరభద్రం పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లకు చెందిన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.తోలుత ఖమ్మం నగరం కాల్వ ఒడ్డు జూబ్లీ క్లబ్ వద్ద నుంచి ఆదివారం వాహనాల ర్యాలీతో ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి, నాయుడు పేట క్రాస్ రోడ్డు మీదుగా ఎదులాపురం గ్రామం లోని దండి సురేష్ స్వగృహానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు తరలి వెళ్లారు.అక్కడ సంఘం జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరావు అధ్యక్షతన సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆకుల గాంధీ, మేకల బిక్ష మ్మయ్య,పొన్నం వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం,మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణ,సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మాధురి మధు,మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, శీలం శెట్టి వీరభద్రం, మాటేటి నాగేశ్వరావు, చామాకూరి వెంకట నారాయణ లు మాట్లాడుతూ.....విద్యార్థి దశ నుంచి నేటి వరకు సుమారు నాలుగు దశబ్దాల పాటు నమ్మిన పార్టీ సిద్ధాంతం మేరకు ప్రజా పోరాటాలు నిర్వహించడం వల్లనే దండి సురేష్ కు అపార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించడం తమ సామజిక వర్గానికీ గర్వకారణం అన్నారు. మున్నూరు కాపు సంఘం ప్రజలకు ఏసమస్య ఉత్పన్నామయిన అండగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా బీసీ రిజర్వేషన్ కోటా లో ప్రభుత్వాలు తమకు తీవ్ర అన్యాయం చేశాయని తెలిపారు. తమ జనాభా ప్రకారం, రిజర్వేషన్ వాటా కూడా అంతే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సన్మాన గ్రహీత దండి సురేష్ మాట్లాడుతూ...తనకంటే ముందు ఎంతో మంది ప్రముఖులు జిల్లా కార్యదర్శి సీటు ను కైవసం చేసుకున్నారని... ఇప్పుడు ఆ సీటు తనకు దక్కడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.ప్రజా సమస్యలపై అదే స్పూర్తితో పని చేసి జిల్లా కార్యదర్శి పదవికి గౌరవం పెంచేలా కృషి చేస్తానన్నారు.తనపై అభిమానంతో, తన సామజిక వర్గానికి చెందిన నాయకులు సత్కరించేందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మున్నూరుకాపు సామజిక ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు.అనంతరంమున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సురేష్ దంపతులను శాలువా తో సత్కరించి, పూలా బొకేను అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమం లో తాళ్లూరి హన్మాంతరావు,గీతా వెంకన్న, రిటైర్డ్ డిఎస్పీ కేదాసు నర్సయ్యా, మాజీ జడ్పిటిసి పసుపులేటి వెంకటి,మాదూరి పూర్ణ చందర్ రావు, ముత్యం ఉప్పల్ రావు, జంగిలి రమణ,పగడాలా మోహన్ రావు,టి యూ డబ్ల్యూయుజె (టి జేఎఫ్) జిల్లా అధ్యక్షులుఆకుతోట ఆదినారాయణ,యర్ర అప్పారావు, ఆకుతోట శేఖర్, దాసరి మధు, ఆకుల సురేష్, మాటేటి రామారావు, గొట్టం శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**- కస్తూరిబా బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

**- విద్యార్థులతో ముచ్చట్లు**

**- సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్..**

కరకగూడెం, ప్రభాతవార్త:




మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ ఆకస్మిక తనకే నిర్వహించారు. కలెక్టర్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులతో సంభాషించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. బోధన విధానం, విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల పాఠన



శైలి తదితర అంశాలపై ఆయన స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ పాఠశాలలోని భోజనాల గది, వసతి గదులు, ఫర్నిచర్, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ డి. శ్రీదేవి పిలిపించి, వసతి, ఆరోగ్య పరిరక్షణ, టాయిలెట్లు, నీటి వసతి, కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ తరగతులు వంటి మోలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కరకగూడెం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న తాత్కాలిక నవోదయ పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. అక్కడి వసతి, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను పరిశీలించి త్వరలోనే పాఠశాల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. భారీ వర్షాల వలన ప్రజలకు రహదారుల ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ ప్రతాప్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి. మంజుల, తహసీల్దార్ గంట ప్రతాప్, డిప్యూటీ తహసీల్దార్ వట్టం కాంతయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి. కృష్ణ ప్రసాద్ , ఎఇ శ్రీనివాస్ , ఎంపీఓ మారుతి, గ్రామ సెక్రటరీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ

కరకగూడెం, ప్రభాతవార్త:



యాన్వల్ తనిఖీల్లో భాగంగా మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి సోమవారం కరకగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా



స్టేషన్ లోని పలు రికార్డులు, ఆయుధ సంపత్తిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బందితో మాట్లాడిన డీఎస్పీ వారి పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఫ్రెండ్లీ పోలీసు విధానం కలిగి ఉండాలని, విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడుల్లా బయ్యారం సీఐ వెంకటేశ్వరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాలతో పాటు బిడ్డకు అనుబంధ పోషకాహారం అందించాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.లలితమ్మ**

కామేపల్లి, ఆగష్టు 4 ప్రభాతవార్త :




కామేపల్లి మండలం గోవింద్రాల 4 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యతను



చాటుతూ ర్యాలీ, ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వి. లలితమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపా లు త్రాగించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని, ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని కోరారు. క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని పాలిచ్చే పద్ధతులు, అనుబంధ ఆహారం ఇచ్చే పద్ధతులు, క్వాంటిటీ ని వివరించడం జరిగింది. అనంత రం సీమంతం, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు చంద్రక ళ, జ్యోతి, కమల, తల్లులు పాల్గొన్నారు.

# భద్రాచలం సబ్ కలెక్టర్‌గా మృణాళ్ శ్రేష్ఠ

కొత్తగూడెం, ఆగస్టు 4 – ప్రభాతవార్త:



భద్రాచలం సబ్ కలెక్టర్‌గా మృణాళ్ శ్రేష్ట సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను ఐడీవోసీలో మర్యాద పూర్వకంగా కలిపి మొక్కను అందజేశారు. బాధ్యతలు చేపట్టిన భద్రాచలం సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కాలేజీలో అద్దె ప్రాతిపదికన ట్యాక్సీ వాహనం ఏర్పాటుకు ధరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం, ఆగస్టు 4 – ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్య కళాశాల భద్రాద్రి కొత్తగూడెంలో అద్దె ప్రాతిపదికన ట్యాక్సీ ప్లేట్ (ఫోర్ వీలర్) వాహనం ప్రిన్సిపాల్ ప్రభుత్వ వైద్య కాలేజీలో నియమించేందుకు నిర్ణయించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ధరఖాస్తులు తీసుకొని ఈ నెల 15వ తేదీ లోపు ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని, పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌లో పరిశీలించాలని చెప్పారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ఆదర్శంగా నిలవాలి

**- డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం వెంకట రామారావు**




కామేపల్లి, ఆగష్టు 4 ప్రభాతవార్త :

కామేపల్లి అజంతా మండల సమాఖ్య, స్త్రీ శక్తి సెర్ప్ కార్యాలయం లో సోమ వారం వీఓఏ ల సమీక్ష సమా వేశం జరిగింది. సమావేశంలో బ్యాంకు లింకేజి, ఎన్ పి ఏ, ఎస్ హెచ్ జి, గ్రేడింగ్, విఓ గ్రేడింగ్, కొత్త సంఘాల ఏర్పాటు, అజీవిక పోటెన్షల్ లక్పతి దీదీ, ఉల్లాస్ యాప్, ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, స్కూల్ యూనిఫామ్, సిఐఎఫ్, మహిళా మార్ట్ పై సమీక్షించా రు. ఈ సమావేశంలో సంస్థాగత నిర్మాణం, బ్యాంకు లింకేజి, డీపీఎం పి. ఆంజనేయులు, ఏపీఎం మాదాసు వెంకట రామారావు, సీసీ లు కె. వీరభద్రం, ఐ. ప్రసాద్, పి. మల్లయ్య, పి. శ్రీను, వై. సరోజినీ, కౌసల్య, వంశీ, వీఓఏ లు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన శిలాఫలకం ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 – ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సి కాలనీ, సాటివారిగూడెం గ్రామంలో సి.సి రోడ్డు, డ్రైన్ల నిర్మాణానికై కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో శంకుస్థాపన శిలాఫలకం ప్రారంభించారు. సోమవారం సాటివారిగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎస్.కె సాభిర్ పాషాలను సాటివారిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పూనెం సంధ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డిలను కొరినట్లుగానే గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించారని మాజీ సర్పంచ్ పూనెం సంధ్య అన్నారు. ఎమ్మెల్యే కూనంనేని చొరవతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో సాటివారిగూడెం గ్రామ పంచాయతీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తూము చౌదరి, పెదబాబు, కూచిపూడి జగన్, పునేం శ్రీనివాస్, కొంపెల్లి వీరయ్యల సహకారం ఉన్నదని అన్నారు. సాటివారిగూడెం గ్రామంలో జరగనున్న అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు, ఎస్.కె సాభిర్ పాషాలకు తమ గ్రామ పంచాయతీ ప్రజల తరపున మాజీ సర్పంచ్ పునేం సంధ్య అభినందనలు తెలిపారు.